


# విజయభాను

విశాఖపట్నం, గురువారం 07-09-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 356 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆనకట్ట ప్రారంభోత్సవం

- జలసిరికి హారతి
- ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించిన సీఎం
- విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం



విశాఖపట్నం: జలసిరికి హారతి కార్యక్రమంలో భాగంగా కశింకోట మండల నరసాపురం ఆనకట్టను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. వుడా వీసీ బసంత కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, శాసనస సభ్యులు గణబాబు, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

**జలసిరికి హారతి నిచ్చిన సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శారదా నదిపై నరసాపురం వద్ద నిర్మించిన ఆనకట్ట వద్ద బుధవారం

తరువాయి 2లో



### వెలుగులు తెచ్చే పండుగ

## జల సిరికి హారతి

శారదానదికి హారతిచ్చిన సీఎం బాబు
ప్రకృతిని ఆరాధించాలి..
జీవన ప్రమాణం పెంచుకోవాలి..
ముఖ్యమంత్రి చంద్రబాబు

కశింకోట: అన్ని పండుగల కంటే ముఖ్యమైన పండుగ జలసిరికి హారతి అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖ జిల్లా కశింకోట మండలం నర్సాపురం గ్రామంలో



జలసిరికి హారతి కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శారదా నదికి హారతి ఇచ్చిన ముఖ్యమంత్రి.. నర్సాపురం ఆనకట్టను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. మన జీవితాలకు వెలుగులు తెచ్చే పండుగ జలసిరికి హారతి. మన జీవన ప్రమాణాలు సక్రమంగా ఉండాలంటే ప్రకృతిని ఆరాధించాలి. మనకు తిండినిచ్చే రైతులను గౌరవించడం మనందరి బాధ్యత.

తరువాయి 2లో



### చర్చలతో ద్వైపాక్షిక సంబంధాలు

## బలోపేతం చేసుకుందాం



**మయన్మార్ పర్యటనలో ప్రధాని మోది**
**ఆంగ్‌శాన్ సూచీతో మోదీ సమావేశం**

నేపిడా: మయన్మార్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం ఆ దేశ స్టేట్ కౌన్సిలర్ ఆంగ్‌శాన్ సూచీతో భేటీ అయ్యారు. ఆ దేశ రాజధాని నేపిడాలో వీరిద్దరూ ఉన్నతస్థాయి చర్చల్లో పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై ఇరు నేతలు చర్చించినట్లు ప్రధాన

తరువాయి 2లో

## 27న విజయవాడకు సీఎం కేసీఆర్



హైదరాబాద్ : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విజయవాడ పర్యటన ఖరారైంది. ఈ నెల 27న సీఎం కేసీఆర్ విజయవాడ వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా విజయవాడ కనక

తరువాయి 2లో

## రూ.577 కోట్లు నష్టపోయాం

- ప్రింటింగ్ ప్రెస్‌లకు నోట్ల రద్దు ఎఫెక్ట్..
- ఆర్బీఐకి నివేదన




దిల్లీ : పెద్దనోట్ల రద్దు ప్రభావం ఆర్‌బీఐ ప్రింటింగ్ ప్రెస్‌లపై కూడా పడింది. నోట్ల రద్దు కారణంగా తాము రూ.577 కోట్లు నష్టపోయామంటూ పలు ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లు ఆర్‌బీఐకి నివేదించినట్లు సమాచారం. ఆ మొత్తాన్ని నష్టపరిహారంగా తిరిగి చెల్లించాలని కోరినట్లు తెలుస్తోంది.

గత ఏడాది నవంబర్ 8న రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

అప్పటికే ఆర్‌బీఐ ప్రింటింగ్ ప్రెస్‌లు ఆ నోట్ల ముద్రణ కోసం పెద్దఎత్తున్న కరెన్సీ నోట్ల పేపర్లను దిగుమతి చేసుకున్నాయి. నోట్ల ముద్రణ పని పురోగతిలో ఉండగా.. ఒక్కసారిగా పెద్దనోట్లను రద్దు చేస్తూ నిర్ణయం వెలువడింది. దీంతో ముద్రణ కోసం వినియోగించే ఇంక్, ఇతర మెటీరియల్స్ కూడా భారీగా వృథా అయ్యాయి. దీంతో తమకు నష్టపరిహారం చెల్లించాలని ప్రింటింగ్ ప్రెస్‌లు

తరువాయి 2లో

### సీఎం అభిప్రాయం

## తర్వాత తుదిరూపు

**వాటర్ కార్పొరేషన్‌పై మంత్రి లోకేశ్**



అమరావతి: వాటర్ కార్పొరేషన్ విధి విధానాల రూప కల్పన పూర్తయిందని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సీఎం అభిప్రాయం తీసుకున్న తర్వాత వాటర్ కార్పొరేషన్‌కు తుదిరూపు ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 200 రోడ్డు అంబులెన్స్‌లు ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్టు తెలిపారు. బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కోల్డ్‌మిక్స్ రోడ్లు, రోడ్డు అంబులెన్స్, లింక్ రోడ్ల నాణ్యత తనిఖీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ తదితర అంశాలపై ఈ భేటీలో చర్చించారు. నాణ్యమైన కోల్డ్‌మిక్స్ రోడ్డు ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశించారు. దళితులకు స్వయం ఉపాధి కల్పించేలా రోడ్డు అంబులెన్స్ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పారు. డ్రోన్ల సహాయంతో లింక్ రోడ్ల నాణ్యతను తనిఖీ చేస్తామన్నారు. 4968 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం ప్రారంభమయ్యాయని, 1200 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన భవనాల నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. ఐదు వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న 1346 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గ్రామాల్లో 40లక్షల ఎల్ఈడీ బల్బులు అమర్చడంపై లోకేశ్ సమీక్షించారు.

ప్రతీ ఇంటికీ తాగునీరు ఇచ్చేలా వాటర్ గ్రిడ్

తరువాయి 2లో


## గౌరీ లంకేశ్ హత్యపై నివేదిక కోరిన రాజ్‌నాథ్



బెంగళూరు: సీనియర్ జర్నలిస్టు గౌరీ లంకేశ్ దారుణ హత్యకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరింది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక తెప్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్ హోం సెక్రటరీ రాజీవ్ గవుబాను ఆదేశించారు. హత్య వివరాలు, హంతకులను పట్టు కునేందుకు తీసుకుంటున్న చర్యలపై




### టేకిట్ ఈజీ




ఈసారి పుట్టేది ఎవరైనా తృప్తిపడు...
మనవడే కావాలని పట్టుపట్టకు !!

## వైజాగ్ కోస్టల్ క్లీనప్-2017 పోస్టర్ విడుదల



విశాఖపట్నం: రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం విశాఖపట్నం విమానాశ్రయంలో రాష్ట్ర సీఎంకు వీడ్కోలు పలికిన అనంతరం వైజాగ్ కోస్టల్ క్లీనప్-2017 పోస్టర్‌ను విడుదల చేశారు. కెన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సాగర్‌నగర్ బీచ్‌లో ఈ నెల 10వ తేదీ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకూ పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టనున్నారని, ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, సంయుక్త కలెక్టర్ సృజన, వుడా వీసీ బసంత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, కెన్ ఫౌండేషన్ ప్రతినిధి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు 14 మంది ఎంపిక



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేపాడ: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థినీవిద్యార్థులు ఎంపికయ్యారని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం.జె. వర్మ, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.గోవిందరావు బుధవారం విలేకరులకు తెలిపారు.

ఇటీవల క్రీడాకమిటీ విజయ నగరంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం. గాంధీ చెస్ జూనియర్స్ 17 సంవత్సరాల విభాగంలోను, బాల్ బ్యాడ్మింటన్‌లో కె.అర్తిక (8వ తరగతి) ఎం.జయంతి, సి.హెచ్.ఈశ్వరరావు (10వ తరగతి) హ్యాండ్ బాల్ పోటీలకు ఎం.శ్యామల (10వ తరగతి) జి. చక్రధర్, బాస్కెట్ బాల్ 17 సంవత్సరాల విభాగంలో ఎం.జయంతి (8వ తరగతి) ఎం.శ్యామల (10వ తరగతి), ఎన్.తరుణ్, ఆర్.స్వామి (9వ తరగతి), పి.అజయ్, జి.చక్రధర్ (10వ తరగతి) ఎంపికయ్యారు.

అలాగే బాస్కెట్ బాల్ 14 సంవత్సరాల విభాగంలో కె.దివాకర్ (7వ తరగతి), కె.సంతోష్ (8వ తరగతి)లు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. ఎం.జె. వర్మ, పి.డి.ఎస్. గోవింద రాజులు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఈ సందర్భంగా వారిని అభినందించారు..

### యోగా పోటీలకు ఎంపికైన

# 'లిటిల్ ఫ్లవర్స్' విద్యార్థి



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

కొత్తవలస: ఈనెల 9,10,11 తేదీల్లో తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కొత్తవలస లిటిల్ ఫ్లవర్స్ హైస్కూల్ విద్యార్థి బి.వర్ధన్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన యోగా పోటీలలో అండర్-14 విభాగంలో బి.వర్ధన్ జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సంపాదించినట్లు తెలిపారు.

ఈ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ వాణీదేవి, సిబ్బంది అభినందించారు.

### మండలంలో

# పౌష్టికాహార వారోత్సవాలు



పౌష్టికాహార వారోత్సవాల్లో గర్భిణీలకు సీమంతాలు

కొత్తవలస: మండలంలో అంతర్జాతీయ వారోత్సవాలు ఐసిడిఎస్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం దేశ మిత్రునిపాలెం, కొత్తవలస, తుమ్మికాపల్లి, కంటుకుపల్లి, గొల్లపేట అంగన్‌వాడీ కేంద్రాలలో ఘనంగా జరిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత, జానకీ సీమంతాలు నిర్వహించారు. అనంతరం పౌష్టికాహార విలువలను తెలిపారు. కార్యక్రమంలో కంటకుపల్లి సర్పంచ్ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల రికార్డుల నిర్వహణపై కేంద్ర బృందం అసంతృప్తి

**ఉపాధి హామీని వ్యవసాయంతో అనుసంధానంచేయాలని కోరిన ఎంపిపి సుకల రమణమ్మ**

నర్సీపట్నం : ఉపాధి హామీలో జరుగుతున్న పనులపై క్షేత్రస్థాయిలో బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రికార్డులు సక్రమంగా రాయకపోవడంపై కేంద్ర బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. బుధవారం విశాఖజిల్లాలోని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర బృందం మూడు పంచాయతీలను తనిఖీ చేసింది. మాకవరపాలెం మండలంలోని లచ్చన్నపాలెం, నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి పంచాయతీ, గిరిజన గ్రామమైన గదబపాలెం సందర్శించారు. గదబపాలెంలో గిరిజనులు మూడు సంవత్సరాల క్రితం వేసిన తోటకు సంబంధించి మూడు రోజుల క్రితం బోర్డు ఏర్పాటు చేయడాన్ని లబ్ధిదారులు చెప్పగా వారు గుర్తించారు. లబ్ధిదారులను అనేక ప్రశ్నలు వేసి క్షేత్రస్థాయిలో రికార్డులు రాయడం లేదనేది గుర్తించారు. ఉపాధి పని జరుగుతున్న విషయాన్ని జాబ్‌కార్డులో హాజరు నమోదు చేయకపోవడాన్ని వారు తప్పుపట్టారు. తోట పెంపకానికి కేటాయించిన మొత్తం డబ్బును ఖర్చు పెట్టకపోవడంపై నర్సీపట్నంలోని ఉపాధి హామీ సిబ్బందిని నిలదీశారు. అనంతరం చెట్టుపల్లి పంచాయతీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. జాబ్‌కార్డులు పంపిణీ చేసిన రిజిస్టర్‌ను సిబ్బంది చూపించలేకపోయారు. కేంద్ర బృందం అడిగే ప్రశ్నలకు సిబ్బంది సరైన రీతిలో సమాధానం చెప్పకపోవడంతో ఏపిడి శ్రీనివాసరావు, ఎంపిపి సుకల రమణమ్మ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ సమావేశ మందిరంలో వీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో జాయింట్ కమిషనర్ బాలసుబ్రమ్మణ్యం సమావేశం ఏర్పాటు చేసి సమస్యను తెలుసుకున్నారు. ఇకనైనా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరు నెలల నుంచి ఉపాధి పని డబ్బులు అండటం లేదన్న విషయం తాము గుర్తించామన్నారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ఉపాధి పనిని వ్యవసాయంతో అనుసంధానం చేయాలని, ఈ విషయాన్ని ప్రజలు కోరుతున్నట్లు ప్రధానమంత్రికి తెలియజేయాలని కోరారు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు తీసుకోవడం వల్ల ఐదు కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు.

150 రోజుల ఉపాధి హామీ దినాలను పెంచాలని కోరుతున్నామన్నారు. గతంలో కమిషనర్ అపరాజితసారంగి ధర్మసాగరం గ్రామం సందర్శించినప్పుడు ఇటువంటి సమస్యలు తలెత్తలేదని డిప్యూటీ కమిషనర్ ఉషారాణి, జాయింట్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం కేంద్ర బృందం దృష్టికి తెచ్చారు. చెట్ల పెంపకంలో గ్రామం పేరుగాంచిందిగా వారి దృష్టికి తెచ్చారు. సమావేశంలో కేంద్ర బృంద సభ్యులు అనిల్‌కుమార్, వైభవ్ భవనేశ్వరి, ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణచక్రవర్తి, అదనపు పిడి ఆనందరావు, ఎంపిడిఒ బిహెచ్‌వి.రమణబాబు, పంచాయతీ కార్యదర్శి, టీడీపీ నాయకులు సుకల అప్పలనాయుడు, మోపాడ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నీలకంఠరాజపురంలో ఘనంగా వినాయక నిమజ్జనం

## భారీస్థాయిలో అన్న సమారాధన

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురంలో బుధవారం వినియక నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక గణేష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సాయంత్రం 6గంటల నుండి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. బ్యాండు మేళాలు, నేల డ్యాన్సులు, బాణాసంచా కాల్పులతో గ్రామంలోని అన్ని వీధులలో వినాయకుడి ఊరేగింపు జరిపి పూజలు నిర్వహించారు. అంతకుముందు మద్యాహ్నం 12 గంటల నుంచి గ్రామంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయగా భర్తవానిపాలెం, పెదగుడిపాల, చిన గుడిపాల, జమ్మాదేవిపేట, నీలకంఠరాజపురం గ్రామాలకు చెందిన సుమారు 2వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కండిపల్లి పెదనాయుడు, వేచలపు నానబాబు, గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం జలమయం

కొత్తవలస: మండలంలోని మంగళవారం పిడుగులతో కురిసిన భారీ వర్షం కారణంగా తుమకాపల్లి పంచాయితీలో ఉన్న కొత్తవలస అగ్నిమాపక కేంద్రం జలమయమైంది. లోతట్టు ప్రాంతంలో ఉన్నందున కేంద్రంలోకి వర్షపు నీరు చేరడంతో ఆ ప్రాంతమంతా చెరువును తలపించింది. కేంద్రంలోకి చేరిన నీటిని అగ్నిమాపక అధికారి జి.తాతారావు సిబ్బందితతో కలిసి బయటకు పంపే చర్యలుచేపట్టారు.

# జర్నలిస్టు హత్య పై పాత్రికేయుల కొవ్వొత్తుల ర్యాలీ




నర్సీపట్నం : సీనియర్ జర్నలిస్టు గౌరీలంకేష్ దారుణహత్యపై నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి కొవ్వొత్తులు పట్టుకొని నర్సీపట్నం శ్రీకన్య థియేటర్ నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా భారీ ఎత్తున నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. గుండాల తూటాలకు జర్నలిజం తలవంచిదని నినదించారు. గౌరి హత్యను ఖండించారు. దోషులను తక్షణమే అరెస్టుచేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్ బిఎల్. స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రాము, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామకృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎం.రాజు, సెక్రటరీ ఎడి.బాబు, శేఖర్, వివిధ మండలాలకు చెందిన పాత్రి కేయులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ హాత్యపట్ల పాత్రికేయుల నిరసన




పిఠాపురం : ప్రముఖ మహిళా జర్నలిస్టు గౌరీ లంకేష్‌ను బెంగళూర్‌లో దుండగులు హత్యగావించడం పట్ల పిఠాపురం నియోజకవర్గ పాత్రికేయుల బృందం నిరసన వ్యక్తం చేసింది. పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలకు చెందిన వివిధ పత్రికలు, న్యూస్ ఛానల్స్‌లో పనిచేస్తున్న పాత్రికేయులు యావన్మంది పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్, తహశిల్దార్ కార్యాలయం వద్ద గౌరీ లంకేష్ హత్యను తీవ్రంగా నిరసిస్తూ దర్నా నిర్వహించారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, హత్యకు కారణమైన దోషులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం పిఠాపురం తహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశిల్దార్‌కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎమ్.సుబ్రహ్మణ్యం, రమేష్, వల్లీ, నాగేశ్వరరావు, బేతా సుబ్రహ్యణ్యం, శ్రీనివాస్, శాస్త్రి, పళ్లంరాజు, లక్ష్మణ్, రమణ, చక్రధర్, సునీల్, ప్రకాష్, లోవరాజు, వెంకటేష్, ఎస్.సుబ్రహ్మణ్యం, జయబాబు, సత్య తదిరత పాత్రికేయులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## వెలుగులు తెచ్చే పండుగ జలసిరికి హారతి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను రూ.వెయ్యికి పెంచాం. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనే డ్వాక్రా సంఘాలు పెట్టాం. మహిళల కోసం దీపం పథకంతీసుకొచ్చాం. భవిష్యత్తులో 80శాతం ప్రజలు సంతోషంగా ఉండేలా పాలన అందిస్తాం. ప్రజలకు మేలు చేస్తున్న పార్టీలను అందరూ ఆదరించాలి అని అన్నారు.

## చర్చలతో ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసుకుందాం

మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. పొరుగుదేశమైన మయన్మార్‌తో భారత్ బంధం మరింత పటిష్ఠంగా ఉండాలి. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్‌లో భాగంగా మయన్మార్ అభివృద్ధికి మేం సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు.

చైనాలోని బ్రిక్స్ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ.. మంగళవారం అక్కడి నుంచి మయన్మార్ వెళ్లిన విషయం తెలిసిందే. నిన్న సాయంత్రం నేపిడా చేరుకున్న మోదీ.. ఆ దేశాధ్యక్షుడు టిన్‌గ్యాతో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మయన్మార్ రావడం ఇదే తొలిసారి. 2014లో ఆసియాన్-భారత్ సదస్సు కోసం మోదీ వచ్చినా.. అది ద్వైపాక్షిక పర్యటన కాదు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, భద్రతకు సంబంధంచిన సహకారంపై చర్చలు జరిపేందుకు మోదీ ఈ పర్యటన చేపట్టారు.

## గౌరీ లంకేశ్ హత్యపై నివేదిక కోరిన రాజ్‌నాథ్

కూడా వివరాలు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వానికి కేంద్రం సూచించింది. కాగా, గౌరీ లంకేశ్ హత్యను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సైతం సీరియస్‌గా తీసుకున్నారు. ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, వ్యక్తిగతంగా తానో మంచి స్నేహితురాలిని కోల్పోయానని చెప్పారు. నిందితులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని, త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. ఈ హత్యపై సిట్ దర్యాప్తు జరుపనున్నామని, గౌరీ లంకేశ్ కుటుంబ సభ్యులు కోరితే సిబీఐ దర్యాప్తునకు కూడా వెనుకాడేదని లేదని తెలిపారు. హత్య వెనుక కుట్ర కోణం ఉందా లేదా అనేది తాను ఇప్పుడే చెప్పలేదని, ఇటీవల తాను గౌరీ లంకేశ్‌ను కలిసినప్పుడు తనకు ఎలాంటి ప్రాణహాని ఉన్న విషయాన్ని తనకు చెప్పలేదని అన్నారు. కల్బుర్గి, పన్సారే, దభోల్కర్ హత్యలకు ఉపయోగించిన తరహా ఆయుధాలనే ఈ హత్యకూ వాడారని సిద్ధరామయ్య చెప్పారు.

## రూ.577 కోట్లు నష్టపోయాం

కోరుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు కరెన్సీ ప్రింటింగ్ ప్రెస్‌లు నోట్ల రద్దు కారణంగా వాటిల్లిన నష్టాల లెక్కలు వేసి ఆర్‌బీఐకి పంపించినట్లు సమాచారం. ఇందులో రెండు ప్రింటింగ్ ప్రెస్‌లు ప్రభుత్వ రంగ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు చెందినవి. ఇవి నాసిక్, దెవాస్‌లో ఉన్నాయి. మరో రెండు భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినవి. ఇవి మైసూర్, సల్బోని ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ నష్టాలపై చర్చ జరుగుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

## ఆనకట్ట ప్రారంభోత్సవం

జలసిరికి హారతి నిచ్చారు. జలసిరికి హారతి కార్యక్రమంలో భాగంగా కశింకోట మండలంలోని శారదా నదిలో హారతినిచ్చేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రికి సింహాచలం దేవస్థానానికి చెందిన వేద పండితులు తొలుత పూర్ణ కుంభ స్వాగతంతో మంత్రోచ్ఛారణలతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఆనకట్టు పనులను, నదీ పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూజలు చేసి పుష్పాలతో జలానికి అభిషేకించారు.

ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించిన సీఎం

జల సిరికి హారతి కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం గొబ్బూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ ప్రదర్శనలో పది స్టాళ్లను ఏర్పాటు చేయగా ప్రధానంగా రైవాడ జలాశయం నమూనా కోనాం జలాశయం, ఉద్యానవన శాఖ, జల వనరులు, భూగర్భ జల శాఖలు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం పశ్చిమ గోదావరికి చెందిన స్టాళ్లను సందర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, డైరీ చైర్మన్ ఆడారి తులసీరావు, ఎంపీలు కంభంపాటి హరిబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంఎల్‌సీ ఎంవిఎస్ మూర్తి, శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, పంచకర్ల రమేష్ బాబు, కెఎస్ఎన్ఎస్ రాజు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు హాజరైనారు.

## సీఎం అభిప్రాయం తర్వాత తుదిరూపు

పథకానికి రూపకల్పన చేయనున్నట్టు చెప్పారు. 48వేల నివాస ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరందిస్తామన్నారు. ఎన్టీఆర్ సుజల పథకంలో భాగంగా 100 క్లస్టర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

### హెచ్ఎం సాల్మన్‌రాజు




నర్సీపట్నం : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనలో పిల్లలను భాగస్వాములను చేయడం శుభపరిణామమని నర్సీపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ (మెయిన్) ప్రధానోపాధ్యాలు ఎన్.సాల్మన్ రాజు అన్నారు. బుధవారం యునిసెఫ్ సహకారంతో ఎలియన్‌ఎసఫర్ చైల్డ్ రైట్స్ సౌజన్యంతో మహిళా జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ 17 అంశాలను ఎంపిక చేసి వాటిపై అవగాహన కల్పించుట వలన విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, పేదరిక నిర్మూలన, ఆకలిరహిత సమాజం వంటివి పొందుపరుస్తూ విద్యార్థులకు తెలియజేయడం మంచిదన్నారు. విద్యార్థులకు ఎంపిక చేసిన అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా తోటి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జ్యోతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పికెఎం.హిల్డెన్, సూర్యసంస్థ ప్రతినిధి ఎన్.త్రిమూర్తులు పాల్గొన్నారు.

# డెంగికీ ఆయుర్వేదమే విరుగుడు

బెంగళూరు: రాష్ట్ర వ్యాప్తంగా డెంగీ వ్యాధి ప్రబలలి ప్రజల్ని పీడిస్తోంది. అత్యధికులు ఖరీదైన అలోపతి వైద్యంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ ఖర్చుతో వ్యాధికి రామ బాణమైన విరుగుడు ఆయుర్వేదంలో ఉందని ఆయుష్ వైద్యులు వెల్లడించారు.

జిల్లా కేంద్ర వైద్యాలయాల్లోని ఆయుష్ విభాగాల్లో ఇవి లభిస్తున్నాయని ఆ శాఖ ఉప సంచాలకులు డాక్టర్ సరస్వతి వెల్లడించారు. సంప్రదాయ కషా యంతోపాటు పది రకాల ఆయుర్వేద మందులు వ్యాధి పీడితులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కషాయాన్ని చాలా మంది విస్తృతంగా వినియోగిస్తున్నారు. దాని సేవనంతో గుణం కనిపిస్తుండటమే ప్రధాన కారణం. ఆయు ర్వేదంతోపాటు ఒక్కో సిద్ధ, హోమియోపతి, తొమ్మిది యునాని మందుల్ని కూడా డెంగి పీడితులకు వితరణ చేసేందుకు అన్ని ఆయుష్ క్లినిక్‌లకూ సరఫరా చేశామన్నారు.

మందులకు ఎక్కడా కొరతలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సంప్రదాయ వైద్యం పట్ల ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న అవగాహన వల్ల క్రమంగా ఈ వైద్య విధానాలు ఆదరణ పొందు తున్నాయని వివరించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మాధవధార : గురుపూజ మహోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన సనపల ఉమాపతి, సిహెచ్.చిన్న సూర్యనారాయణలకు మాధవధార అభయ ఆంజనేయ స్వామి ట్రస్ట్ ఛైర్మన్ సనపల చంద్రమౌళి ఘనంగా పూలమాలలతో బుధవారం మౌళి క్యాజిల్స్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ట్రస్ట్ సభ్యులుగా ఉన్న ఉమాపతి, సిహెచ్.చిన్న సూర్య నారాయణలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడం వారిని అభినందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సనపల ఉమాపతి గోపాపట్నంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా సిహెచ్.సూర్యనారాయణ ప్రభుత్వ క్వీన్స్ మేరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు.



అవార్డులు వచ్చిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న చంద్రమౌళి

## భక్తిభావం పెంపొందించుకోవాలి

### సర్పంచ్ చొక్కాకుల గోవింద్

సబ్బవరం: భక్తిభావము పెంపొందించుకోవాలని అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్ పేర్కొన్నారు. మండలంలోని రావలమ్మపాలెం గ్రామంలో బుధవారం గణేష్ ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ చొక్కాకుల గోవింద్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలునాయుడు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిగింది. పేదలకు సర్పంచ్ చొక్కాకుల గోవింద్, సబ్బవరపు ముత్యాలనాయుడు అన్న సమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు భక్తిభావం పెంపొందిం చుకోవాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. అన్ని ధానాల కన్నా అన్నదానం గొప్పదానం గొప్పది అన్నారు. భక్తి భావం పెరిగిననప్పుడే దేవుని దయ కూడా కలుగుతుందన్నారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలంటే భగవతారాధన చేయాలని అన్నారు. భగవంతుని దయ ఉంటే దేశంలో వర్షాలు పడి పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రొంగలి బుచ్చంనాయుడు, మేడపు రెడ్డి జగన్నాధం, సబ్బవరపు ముత్యాలునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, దేముడు, అప్పారావు, విఆర్వో సంఘ అధ్యక్షుడు త్రినాధరావు, కాసు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా పాలన పట్ల

# రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారు



సింథియా: తెదేపా పాలన పట్ల రాష్ట్రంలోని ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, దానికి గల కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి, పారదర్శకపాలన, అభివృద్ధి, సంక్షేమమేనని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. జీవీయంసీ 49వ వార్డు జలారి వీధిలోని కమ్యూనిటీ భవనంలో బుధవారం వార్డులోని 28 బూత్‌కమిటీలకు ప్రతినిధులుగా తెదేపా నాయకులను నియామకం జరిగింది. రెడ్డి కమ్యూనిటీకి ప్రతినిధిగా కాకి పోలిరెడ్డి, నగరా కమ్యూనిటీ ప్రతినిధిగా వార్డు అధ్యక్షులు మజ్జిసోమేష్, యాదవ కమ్యూనిటీ ప్రతినిదిగా ఉరుకూటి మురళి, ఎస్సీ కమ్యూనిటి ప్రతినిధిగా భూలోక్ తదితరులను నియమించారు. ఈ కార్యక్రమానికి తెదేపా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన చేపట్టే ఇంటింట తెదేపా కార్యక్రమం బూత్ కమిటీ ప్రతినిధుల ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటింట ప్రచారంలో స్థానికులు ఏదుర్కోంటున్న పలు సమస్యలు , అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు, తదితర అంశాలపై అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులకు కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారికి జరగబోయే జన్మభూమి కమిటీలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 2010 తరువాత భర్త మరణించిన విడోలకు రూ.20వేలు అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. దీనికోసం లబ్దిదారులు ఆధార్‌కార్డు, డెత్ సర్టిఫికేట్, బ్యాంకు ఖాతాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమంకోసమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు పప్పుశ్రీనువాసరావు, నిమ్మదల శ్రీను, జె.నర్సింగరావు, తోట రత్నం, మజ్జి మాలి నాయుడు, వార్డు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థులచే

# అధ్యాపకులకు ఘన సన్మానం



సింథియా: 1993,94సం.లలో జీవీయంసీ 48వ వార్డులో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థిని, విద్యార్థులు (స్కూల్ ఫ్రెండ్స్ అషోసియోషన్) విద్యా భోధనలను చేసిన అధ్యాపకులకు ఘనంగా సన్మానం చేసారు. ఉపాద్యాయుల దినోత్సవ సందర్భంగా మంగళవారం నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ మాస పత్రిక ఎడిటర్ కొయిలాడ పరశురాం అద్వర్యంలో మల్కాపురం ప్రకాష్‌నగర్ జీవియంసీ ప్రాధమికోన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్దులు ఎస్.కె.రామ్, సలీమ్, పోలరాజు, టి.చైతన్య, శ్రీధర్, తదితరులు ఉపాధ్యాయు లకు శాలువకప్పి, పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల తరు వాత గురువే దైవమని అన్నారు. ఉత్తమ విలువలతో కూడిన విద్యను నేర్పిన గురువులను సత్కరించుకోవడం పూర్వజన్మసుకృతంగా భావిస్తు న్నట్లు తెలిపారు. వారిసూచనల మేరకు నడుచుకోవడం వలనే తామ ఇంతటి వారైయ్యామని ఆనందం వ్యక్తం చేసారు. క్రమశిక్షణ, అంకితభావం, పరులపట్ల వినయం నేర్పిన గురువులను తాము జీవితాంతం గుర్తుంచుకుంటామని అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను తయారు చేయడమే ఉపాధ్యా యుల ప్రధాన లక్ష్యమని అన్నారు. వారు అన్ని విధాలుగా ప్రయో జకులై తల్లిదండ్రులకు, చదువులునేర్పిన ఉపాద్యాయులకు సంఘానికి, ఊరికి, దేశానికి పేరు తెచ్చినప్పుడే విద్యకు సార్ధకత ఉంటుందని, అప్పుడే గురువులు శిష్యులను చూసి సంతోష పడ తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్దులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఎన్రిచ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జివిఎంసి (సిబిఎం) దొండపర్తి ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు భోజనం ప్లేట్లు, పుస్తకాలు, బిస్కట్స్ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో ఎన్రిచ్ సంస్థ ప్రతినిధి విశ్రాంత హెచ్‌పిసిఎల్ అధికారి పి. జీవ రత్నం, వ్యవస్థాపకులు ఎం తిలక్ పట్నాయక్, ప్రముఖ సామాజిక వేత్త సన్ మూర్తి, కోఆర్డినేటర్ డివి.మూర్తి, ఓంకుమార్‌లు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాని జి.వి సుబ్రమణి స్వాగతం పలికారు. దాదాపు 50 మంది విద్యార్థులకు ఈ సామాగ్రి పంపిణీ చేశారు. ఇదే విధంగా పలు పాఠశాలల్లో ఈ తరహా కార్యక్రమాలు ఎన్రిచ్ ద్వారా నిర్వహిస్తామని ఫౌండర్ తిలక్ పట్నాయక్ తెలిపారు.

# బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీజేపీ కృషి

### నగర బీజేపీ అధ్యక్షులు నాగేంద్ర



విశాఖపట్నం : దేశంలోని షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని నగర అధ్యక్షులు నాగేంద్ర అన్నారు. బుధవారం బీజేపీ నగర కార్యాలయంలో నగర ఎస్సీ మోర్చా సమా వేశంలో ముఖ్య అతిధిగా నాగేంద్ర పాల్గొని ప్రసం గించారు.

బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ఆర్థిక లబ్ది చేకూరే పథకాలు ఆయా వర్గాలకు అందేవిధంగాఎస్సీ మోర్చా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఎజీ అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ రాష్ట్రపతిగా రాంనాథ్ కోవింద్ ను బీజేపీ అభ్యర్థిగా నిర్ణయించి గెలిపించడం ద్వారా ఎస్సీల పట్ల బీజేపీ ఎంత ప్రేమ కలిగి వున్నదో తెలుస్తుందని బీజేపీ వైపు రావాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు. ఎస్సీ మోర్చా నగర అధ్యక్షుడు సిహెచ్. రాంబాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా నగర ఎస్సీ మోర్చా విస్తృతకు పలు కార్యక్రమాలను చేపట్టాలని సమావేశం తీర్మా నాలు చేసింది.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌విఎస్.ప్రకాష్ రెడ్డి, ఆల్బర్ట్, దుర్గరాజు, త్రినాధ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నాగేంద్రని అజయ్ కుమార్ స్వాగతించారు.

## నైపుణ్య ఆధారిత వృత్తిపరమైన కోర్స్ ద్వారా

# తప్పక ఉపాధి పొందవచ్చు



గాజువాక: నైపుణ్య ఆధారిత వృత్తి పరమైన కోర్స్ ద్వారా తప్పకుండా ఉపాది పొందే అవకాశం ఉంటుందని సి.యం.ఐ.టి డైరెక్టర్ భానోజీవెంకట్ తెలిపారు. బుధవారం ప్రకాష్‌నగర్ శ్రీవిఘ్నేశ్వర వెంకటసాయి వికలాంగుల సంక్షేమ సంఘంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లడుతూ స్కూల్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న నైపుణ్య ఆదారిత వృత్తి పరమమైన డిగ్రి, డిప్లొమా కోర్స్‌లకు ఇంటర్, ఐ.టి.ఐ పాసైన వారు ధరఖాస్తు చేసుకోవాలని, కోర్స్ పూర్తి చేసుకున్న వారికి తప్పక ఉద్యోగం లభిస్తుందని తెలిపారు. వచ్చేఏడాది జనవరి2018 లో నిర్వహించబడు వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమానికి ధరఖాస్తులను కోరబడుచున్నామని తెలి పారు. ఈ శిక్షణలో పేషెంట్ కేర్ మేనేజ్‌మెంట్,సేల్స్ అండ్ మార్కె టింగ్ మేనేజ్‌మెంట్ లలో బి.విఒసి డిగ్రీకోసం శిక్షణ నివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్స్ పూర్తి చేసిన వారికి హస్పటల్, షాపింగ్‌మాల్స్ తదితర సంస్థలలో ఉద్యోగం తప్పకుండా వచ్చే అవ కాశం ఉందని తెలిపారు.అందుకు ఇంటర్, ఐ.టి.ఐ పాసైన వారు తప్పకుండా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకోసం సెల్.నెం. 9701712356 కి కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవియంసీ 49వ వార్డు భాజపా అధ్యక్షుడు పంచదార్ల అప్పలరాజు, శ్రీ విఘ్నేశ్వర వెంకట శాయి వికలాంగుల సంఘం అధ్యక్షులు శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్‌లో బాల ఆధార్ నమోదు కేంద్రాన్ని బుధవారం ప్రముఖ సంఘ సేవకులు డా.జహీర్ అహ్మద్, వి.వి.రమణమూర్తి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఐదేళ్ళలోపు చిన్నారులకు ఉచితంగా ఆధార్ కార్డులు నమోదు వుంటుందని సంస్థ నిర్వాహకులు బీకే.బాబు తెలిపారు. మురళీ భరద్వాజ్, సూరడ అప్పారావు, తలారీ జానకీరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి




అచ్యుతాపురం: ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎమ్ డివిజన్ కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేసారు. బుదవారం తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆశా వర్కర్లు స్థానిక తాహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన దర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 6 వేల రూపాయలు చెల్లించాలన్నారు. పని భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. గత 10 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిస్కరించక పోవడం అన్యాయమన్నారు. అర్హులైన ఆశా వర్కర్లకి ఎఎన్ఎమ్ సిక్షణ ఇచ్చి 2వ ఎఎన్ఎమ్‌గా తీసుకోవా లన్నారు. అలాగే యూనిఫాం అలవెన్స్ వెంటనే చెల్లించాలన్నారు.

అనంతరం డెప్యూటీ తాహశీల్దార్‌కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ్ నాయకులు కూండ్రపు సోము నాయుడు, ఆశా వర్కర్లు పి.రాధ, ఎన్ సూర్య లక్ష్మి, యు.దేవుడమ్మ, ఎమ్.పద్మ, కె.సత్యవతి, పి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకుందాం -విశాఖనగరాన్ని అభివృద్ధి చేద్దాం'

### - 10లక్షల సంతకాల సేకరణకు విశాఖపట్నం పోర్టు ట్రస్టు సీహార్స్ జంక్షన్ వద్ద ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు



విశాఖపట్నం : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3సం॥లు పూర్తి చేసుకుంది. మోడీ అత్యంత దూకుడుగా లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమలపై దాడిచేస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు అన్నారు. దేశంలో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్, డిఫెన్స్, రైల్వేలు, ఎరిండియా, మేజర్ పోర్టులు లాంటి కీలక పబ్లిక్ సెక్టార్ విదేశాల్లో ఉన్న మల్టీనేషనల్ కంపెనీలకు దేశంలో ఉన్న కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని చూస్తున్నారు. ఇదేనా బిజెపివారి దేశభక్తి. హిందూస్థాన్ షిప్‌యార్డుని హుెడై సౌత్‌కొరియాకి అప్పజెప్పాలని చూస్తున్నది. ఈ ప్రభుత్వం యొక్క చర్యల్ని ఎండగట్టి విశాఖలోఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను రక్షించుకొని విశాఖపట్నం అభివృద్ధికి సిఐటియు పోరాటం చేస్తుందని కృతనిత్యంతో పనిచేస్తున్నది. ఈ ప్రభుత్వం మెడలు వంచాలంటే ప్రజలే ఎదురు తిరగాలి. అందుకోసమే మేం ప్రజల వద్దకు వెళ్ళి 10లక్షల సంతకాలు సేకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి సమర్పించాలని, విశాఖ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని కార్యక్రమం రూపొందించాం.

ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై సంతకాలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ బి.కళ్యాణ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమలు వుంటేనే సామాజిక న్యాయం, దళితులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ రోజు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధళితులకు వ్యతిరేకంగా పనిచేస్తుదని, సామాజిక న్యాయం దెబ్బతీస్తుదన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమల రక్షణకై సిఐటియు తీసుకున్న ఈ మహా ఉద్యమంలో ఎస్సీలు, ఎస్టీలు అండగా నిలబడాలని కోరారు.

యునైటెడ్ పోర్టు&డాక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి వివిఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు వలన ఈ నగర అభివృద్ధి జరిగింది. కొన్ని వేలామందికి ఉపాధి ఇచ్చింది. విశాఖ కార్పొరేషన్‌కి ఏటా 30 నుంచి 40కోట్ల రూపాయలు ఆస్తి పన్ను చెల్లిస్తున్న ఇటువంటి పోర్టుని ప్రవేటీకరించేందుకే మేజర్‌పోర్టు ఆధారిటీ బిల్లు -2016ని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో పెట్టింది. ఈ బిల్లుని ప్రజలు, కార్మికులు వ్యతిరేకించాలని, విశాఖపోర్టుని కాపాడుకోవాలని కోరారు.

విశాఖ కేంద్రంగా లాభాలార్జిస్తున్న డిసిఐని కూడా అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిసిఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి నర్సింగరావు, పోర్టు యూనియన్ నాయకులు ఎస్.పరశురాం, కె.స్వతంత్రకుమార్, కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, సిఐటియు నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు, వై,రాజు, డి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ లంకేష్ హత్యను వ్యతిరేకించండి



గాజువాక: జర్నలిస్టు గౌరీ లంకేష్ హత్యను వ్యతిరేకించాలని రాష్ట్ర సి.ఐ.టి.యు అధ్య క్షులు సి.హెచ్.నర్సింగరావు అన్నారు. బుధవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం నుంచి హాస్టల్ బస్‌స్టాప్ వరకు హత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కర్ణాటకలో జర్నలిస్టు గౌరీ లంకేష్ హత్య ప్రజాస్వామ్యానికే తీరని మచ్చఅని అన్నారు. హత్యా రాజకీయాలను ప్రజాస్వామ్యయుతంగా త్రిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు జె.అయోద్యారాం, వై.టి.దాస్, బి.అప్పారావు, యు.రామస్వామి, కె.సత్య న్నారాయణ, యు. వెంకటేశ్వర్లు, ఓ.వి.రావు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

**In the Honourable Court of the II Addl. Senior Civil Judge at Visakhapatnam.**
**EP 141/2016 in OS 1247/2012**

**Between :**
**Malla Trinadha Rao ...Dhr/Plaintiff**
**And:**
**Kandregula Anusuya & Anr ...Jdr's/Defendants**

**వేలం ప్రకటన**

యిందు మూలంగా యావన్మందికి తెలియజేయునది వాది తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్స్ తాలూకు దిగువ షెడ్యూలు ఆస్థిని అమ్మవలసినదిగా కోరుతూ పై అమలు పిటిషన్ దాఖలు చేసి యున్నందున, **తే 04-10-2017దిన ఉదయం 10-30 గం॥ల** లగాయితు సాయంత్రం 5.00 గం॥లలోపు పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. కావున కావలసిన వారు పాటలో పాల్గొని పాడుకొనవలెయును.

**షెడ్యూలు ఆస్థి వివరాలు:**

**SCHEDULE**

**PLAINT SCHEDULE PROPERTY**

**With in the registrar and sub-registrar of Akkayyapalem, Visakhapatnam Dist. An extent of 51.61 Sq.Yards in S No 159, bearing D.No.45-32-4, Assessment No.55924, and D.No.45-32-4/2/1, Assessment no.100003/90065, Current Service connection No.233037 with ground floor 464 Sq. feet R.C.C., First floor 464 Sq. Feet R.C.C, Second floor 464 Sq. Feet with R.C.C and Third floor 265 Sq. Feet A.C.C. Sheets house, near Sangam Office, Akkayyapalem, Visakhapatnam.**

**In the above schedule an Extent of 6.455 Sq. yards or 5.397Sq.Meters undivided share land including an extent of 232 Sq Feet ACC sheet House given as security in the above Regd. Mortgage Deed Dated 01-11-2010 bonded by:**

**East : Joint wall between this house and Kandregula Chandrasekar's house**
**South : 2 feet Sandhu**
**West: Joint wall between this house and Kandregula Govindarao's house**
**North : Common Passage**

**తదుపరి విచారణ : 11-10-2017**

**Sri. KARRI ADI BABU**
**Advocate**
**Visakhapatnam.**
**Cell: 9299203855**

# విజయభాను సంపాదకీయం

## మోదీ తీరు ఆశ్చర్యం.. ఆందోళన

స్వేచ్ఛాయుత మార్కెట్‌కోసం తీసుకున్న చర్యలను గురించి మోదీ చెప్పిన తీరు ఒకింత ఆశ్చర్యం, ఆందోళన కలిగించేవిగా ఉన్నది. స్వేచ్ఛాయుత మార్కెట్‌ను అందరికీ అందుబాటులో ఉంచటం కోసమే 130 కోట్ల ప్రజలున్న భారత మార్కెట్‌ను జీఎస్టీతో అఖండం చేశానని చెప్పటం శోచనీయం.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని భారత్‌ను గురించి ఐఎంఎఫ్ పొగిడిందని మోదీ మురిసిపోవటం గురించి ఆలోచించాల్సిందే. ఏదేమైనా ప్రపంచ రాజకీయ, ఆర్థిక విషయాలపై గట్టి ప్రభావం వేయగల బ్రిక్స్ దేశాల ఐక్యత ఆవశ్యకతను నేతలు గుర్తించటం హర్షణీయం. చైనాలో జరిగిన బ్రిక్స్ దేశాల తొమ్మిదో సమావేశంలో భారత్ భారీ దౌత్య విజయం సాధించింది. బ్రిక్స్ కూటమి సదస్సు ప్రకటనలో తొలిసారి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్, లష్కరే తాయిబా పేర్లు ప్రస్తావించారు. నేరుగా పాకిస్థాన్ పేరెత్తకున్నా, ఆ దేశ ఉగ్రసంస్థల్ని బ్రిక్స్ ఉమ్మడి ప్రకటనలో పేర్కొనడం భారత్ సాధించిన విజయం. గతంలో ఉరీ ఘటన తర్వాత భారత్‌లోని గోవాలో జరిగిన బ్రిక్స్ దేశాల సమావేశంలో టెర్రరిజం గురించి ప్రస్తావన తేవడానికే చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ప్రాంతీయ సమస్యలతో బ్రిక్స్ దేశాల వ్యాపార, దౌత్య సంబంధాల మధ్య విఘాతం కలిగించరాదని గోవా సమ్మిట్ సందర్భంగా చైనా వాదించింది. అయినా ప్రధాని మోదీ పట్టువదలని విక్రమార్కుడిలా టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్న దేశాలపై బ్రిక్స్ దేశాలు సుస్పష్టమైన విధానంతో ముందుకుపోవాలని పట్టుబట్టారు. దీని ప్రతిఫలంగానే నేడు బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో కూడిన ఐదు దేశాల బ్రిక్స్ దేశాల కూటమి చేసిన షియామెన్ ప్రకటన చేసింది. 43 పేజీల షియామెన్ ప్రకటనలో ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిని, నిర్వహించే వారిని, మద్దతు తెలిపే వారిని జవాబుదారీగా చేయాలని ఆ ప్రకటన స్పష్టం చేసింది. ఇది భారత్‌కు పెద్ద ఊరడింపుగానే భావించాలి. అలాగే ఉగ్ర కార్యకలాపాలపై బ్రిక్స్ దేశాలన్నీ పరస్పరం సమాచారం పంచుకోవాలనీ, ఉగ్రమూకలపై సమిష్టిపోరు చేయాలని నిర్ణయించాయి. దీన్ని శాంతి, సమగ్రతలకు ఆవశ్యకమైన చర్యగా భావించవచ్చు. చైనా-భారత్‌ల మధ్య ఏర్పడిన డోక్లామ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఒకానొక సందర్భంలో బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనటంపైనే అనుమానాలు తలెత్తాయి. డోక్లామ్ ప్రాం తంలో ఇరుదేశాల సైనిక మోహరింపులతో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల్లో చైనా గడ్డపై జరిగే బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనాలా, వద్దా అనేది ప్రజల మనోభావాల సమస్యగా మారింది. అంతేగాకుండా భారత్-పాక్ సరిహద్దు వెంట పాక్ ప్రేరేపి త చొరబాట్లపై భారత్ చేసిన ఆందోళనను అన్ని వేదికలపై చైనా తేలికగా కొట్టివేసింది. చాలా సందర్భాల్లో పాక్‌ను వెనకేసుకొచ్చిన సందర్భాలూ ఉన్నాయి. జైషే మహ్మద్ ఉగ్రసంస్థ అధినేత మసూద్ అజర్‌ను ఐక్యరా జ్యసమితి ద్వారా ప్రపం చ ఉగ్రవాదిగా ప్రకటింపజేయాలన్న భారత్ ప్రయత్నాలను చైనా అడ్డుకున్నది. కశ్మీర్ సమస్య, కశ్మీర్ లోయలో మానవ హక్కుల ఉల్లంఘనల అంశాన్ని ముందుకుతెచ్చి టెర్రరిస్టు కార్యకలాపాలపై అంతర్జాతీయంగా ఒత్తిడి తేవాలన్న భారత్ ప్రయత్నాల కు చైనా ఎక్కడికక్కడ అడ్డుకున్నది. అయితే జియామెన్ సమ్మిట్‌లో చైనా తన వైఖరిని మార్చుకోవ డం శు భసూచకం. ఈ సందర్భంగానే అఫ్ఘానిస్థాన్ లో హింసకు వెంటనే చరమగీతం పలుకాల్సిన అవసరమున్నదని బ్రిక్స్ ప్రకటన స్పష్టంగా పేర్కొన్నది. అలాగే తాలిబన్లు, ఐఎస్ఐఎస్, హఖా నీ నెట్‌వర్క్, లష్కరే తాయిబా, జైషే మహ్మద్, తెహ్రీ కే ఇ తాలిబన్ పాకిస్థాన్, హిజ్బుల్ తెహ్రీర్‌ల కారణంగా పెచ్చరిల్లుతున్న హింస, భద్రత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ఎంతోకాలంగా భారత్ చేస్తున్న ఒంటరి పోరాటానికి మద్దతు లభించింది. నిజానికి 2006లో బ్రిక్స్ కూటమి ప్రారంభమైన కాలం నుంచి నేటికి బ్రిక్స్ సాధించి న పరిణతిగానే భావించాలి. ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఉగ్రభూతం విషయంలో బ్రిక్స్ దేశాల కూటమి సాధించిన ప్రగతిగానే చెప్పుకోవాలి. బలమైన భాగస్వామ్యం,ఉజ్వలమైన భవిష్యత్తు నినాదంతో చైనా జియామెన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు ఆశించిన లక్ష్యం దిశగా అడుగు వేసింది. బ్రిక్స్ దేశాల కూటమి పరస్పర ఆర్థిక, వాణిజ్య సహకారంతో చేయి చేయి కలిపితే రాబోయే కాలంలో ఎదురయ్యే అన్నిరకాల సవాళ్లను అధిగమించవచ్చు. భారత్, దక్షిణాఫ్రికా లాంటి దేశాల్లో ప్రజలకు కావాల్సిన మౌలికవనరుల కల్పనకు సభ్యదేశాల సహకారం ఎంతైనా తోడ్పడు తుంది. ప్రపంచ జనాభాలో బ్రిక్స్ దేశాల జనాభానే 42 శాతంగా ఉంటుంది. ప్రపంచ జీడీపీలో 23శాతం, ప్రపంచ వాణిజ్యంలో 17 శాతం కలిగి ఉన్న ఈ దేశాలు ఒకే మాట, ఒకే బాటగా నడిస్తే అగ్రరాజ్యం అమెరికా ఆటలకు ముకుతాడు వేయవచ్చు. ఇదే సందర్భంగా స్వేచ్ఛాయుత మార్కెట్‌కోసం తీసుకున్న చర్యలను గురించి మోదీ చెప్పిన తీరు ఒకింత ఆశ్చర్యం, ఆందోళన కలిగించేవిగా ఉన్నది.

## ఆంధ్రాక్రైస్తవ కీర్తనల పితామహుడు పురుషోత్తమ చౌదరి

### డాక్టర్ లెనోరా ఆర్ మోహన్





విశాఖపట్నం: ఆంధ్ర క్రైస్తవ కీర్తనల పితామహుడు కవిసామ్రాట్ పురుషోత్తము చౌదరి 201వ జయంతి సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా పురుషోత్తమ చౌదరి ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాభారతిలో ఏర్పాటు చేసిన ఆంధ్ర క్రైస్తవ కర్నాటక సంగీత కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖ గాయనీమణి టి. సుమతి ప్రభాకర్, రాజ్‌కుమార్‌లు శ్రోతలకు వీనులవిందు కలిగించారు. పురుషోత్తమ చౌదరి రచించిన కీర్తనలు సమానులు ఎవరు ప్రభు (శంకరాభరణం), యెహెూవా భజన చేయు (నాదనామ ప్రయి), నీవేనా ప్రియుడవు (షణ్ముఖప్రియ) తదితర కీర్తనలు ఆలపించి క్రైస్తవ, క్రైస్తవేతర భక్తులను అలరించారు. తెరమరుగవుతున్న క్రైస్తవ శాస్త్రీయ సంగీతానికి పునరుద్ధానం, పునరజీవితం ఆదరణ, సరిగమల రుచులు అందజేయాలనేది తమ ట్రస్టు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మెర్సీ మార్గరేట్‌ను డాక్టర్ లెనోరా ఆర్. మోహన్ (ప్రముఖ సైకాలజిస్ట్) ముఖ్య అతిదిగా విచ్చేసి సత్కరించారు. ఈ సభకు ప్రముఖ పాస్టర్ రెె. మోహన్‌రావు సుమధుర వ్యాఖ్యానం అందించారు. ముగింపు సభకు ఎక్కువ సంఖ్యలో క్రైస్తవులు, క్రైస్తవేతర సంగీతాభిమానులు విచ్చేసి సభను విజయవంతంచేశారు.



## వీటితో స్వైన్‌ఫ్లూకు దూరంగా ఉండండి..

హైదరాబాద్: దేశంలో స్వైన్‌ఫ్లూ చాపకింద నీరులా విస్తరిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం ఈ ఏడాది దేశవ్యాప్తంగా 25,864 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదయ్యాయి. ఇది గతేడాది నమోదైన కేసులకన్నా 14 రెట్లు ఎక్కువ. ఇక 2016లో 1,786 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఈ విషయం ఆందోళన కలిగిస్తోంది. ఇక ఈ వ్యాధితో మరణించే వారి సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. స్వైన్‌ఫ్లూ శ్వాసకోస వ్యాధి కావండంతో త్వరగా విస్తరిస్తోంది. వ్యాధిని గుర్తించడంలో నిర్లక్ష్యం వహించడం, సకాలంలో వైద్యం అందకపోవడంతో ఈ వ్యాధి మరణాల సంఖ్య పెరుగుతోంది.

వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడంతోనే స్వైన్‌ఫ్లూ కు దూరంగా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. సహజంగా లభించే ఆహార పదార్థాలతో వ్యాధినిరోధక శక్తి పెంచుకోవచ్చు. ఇది చల్లని వాతవారణంలో త్వరగా వ్యాప్తి చెందుతోంది కాబట్టి ఈ మన్‌సూన్ సీజన్‌లో జాగ్రత్తగా ఉండాలి.

ఈ కింది వాటితో వ్యాధినిరోధక శక్తి పెంచుకోవచ్చు..

టవేడి నీరు, నిమ్మ రసం, తేనేల మిశ్రమాన్ని ఉదయాన్నే పడిగడుపున తీసుకుంటే బరువు తగ్గడంతో పాటు, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చు.

హెర్బల్ టీలతో కూడా వ్యాధినిరోధక శక్తి పెంచుకోవచ్చు. దీంతో ఇన్‌ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. తులసి, అల్లం, నిమ్మ, బ్రాహ్మి టీలతో ఈ వ్యాదికి దూరంగా ఉండవచ్చు.

ఉసిరి జ్యూస్‌లో తేనేను కలిపి తాగడం వల్ల కూడా వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవచ్చు. ఇందు యాంటీ ఆక్సిడెంట్స్,




మైక్రో న్యూట్రిన్‌లు పుష్కలంగా ఉంటాయి.

పసుపు మానవ శరీరానికి మంచి ఔషదంలా పనిచేస్తోంది. యాంటి బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్ గా పనిచేస్తూ వ్యాధినిరోధక శక్తిని పెంపోందిస్తుంది. ఇది మనం వంటలలో రోజు వాడేదే.

నల్లమిరియాలు శరీరంలో వేడిమిని తగ్గించడమే కాకుండా వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. మిరియాలను కూడా మన ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తాం.

దాల్చిన చెక్కతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పిలను తగ్గించడమే కాకుండా ఎలాంటి వైరస్‌లు ధరిచేరకుండా చేస్తోంది. దాల్చిన చెక్క పౌడర్‌ను తేనేలో కలుపుకొని తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

## మాటలు రావడం లేదు : సీఎం

బెంగళూరు: ప్రముఖ పాత్రికేయురాలు, సామాజిక వేత్త గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితులను త్వరలో పట్టుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గౌరి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీయిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కేసులో విచారణ కోసం ఐజీ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. హంతకులు హెల్మెట్ ధరించి వచ్చి ఈ కిరాతకానికి పాల్పడ్డారని తెలిపారు. సీసీ టీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. గౌరీ లంకేశ్ ఇటీవలే తనను కలిశారని, ఎటువంటి ప్రాణహాని ఉందని చెప్పలేదన్నారు. కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించే విషయం డీజీపీకి వదిలిపెట్టామన్నారు. కేంద్ర హోంమంత్రితో మాట్లాడిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

కల్బుర్గీ, దభోల్కర్‌లను హత్యలకు... గౌరి హత్య కేసుకు సంబంధం ఉందో, లేదో ఇప్పుడే చెప్పలేమన్నారు. రాష్ట్రంలో అభ్యుదయవాదులందరికీ రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించినట్టు తెలిపారు. గౌరీ లంకేశ్ హత్య తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఈ కిరాతకాన్ని ఖండించడానికి మాటలు రావడం లేదని సిద్ధరామయ్య ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన హత్య.

గౌరి మరణంతో కర్ణాటక బలమైన అభ్యుదయ గళాన్ని కోల్పోయింది. నేను స్నేహితురాలిని పోగొట్టుకున్నానని ట్వీట్ చేశారు.

## సమయం కవి

### 'మనిషి మార్గం'

అలమట = బాధ; దుఃఖం

ప: ఎంచకురా... పంచ మనిషిని
పెంచుమురా... ప్రేమమాటను
పస్తులతో... అలమటగుంటే...?
దెప్పులతో... సులకనేలరా....? "ఎంచ"
చ: పస్తులతో... వున్నవారికి
పాయసం కావాలా?
సరిసాలని దప్పిక దొరికితే...?
సరిపుచ్చు కోవాలా...;
చ: కుక్క మంచము - గూనికి కాదు?
లేని దానికి అది మేలు
నీ శ్రమ యేదో అదియేగా...
వయ్యసు మీరిన కుదరదుగా...
చ: దప్పుడు పులుసు జిమ్మకు మేలు
పట్టును కడుపుకి దోసెడు వరకే...
దొప్పడు తాగితే సరికాదు
జారులు జోరుతో యిబ్బందే...
చ: మూలుగు మనిషికి ముర్రాట
దిగదుడుచుట మనిషికి కాదని
వనమాలిక సాధనతో
నయపరచు వ్యాధిని;
వైద్యుని సలహాతో
మందులు వాడుల మంచిదని

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512


## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : బహుళ పాడ్యమి ఉ.11.47; పూర్వాభాద్ర మ.1.58; రా.వ.11.32 ల 1.08

గురువారం 07-09-2017

**మేషం** : కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిధునం** : మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యో గులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదా యం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరు ద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి. **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగ స్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

## సత్య సాయి 'జీవిత సత్యాలు'



రాగద్వేషాలే రాహుకేతువులు.

శీలం లేని మనిషి చిల్లుల కుండ వంటివారు.

సేవ ప్రేమ యొక్క మనోహర పుష్పం.

హరికి దాసులు కండి.. సిరికి కాదు..

జీవితం జీతం కోసం కాదు.. జీవించడానికే..

శాంతి, ప్రేమలతో నీలోని రక్తనాళములను నింపుము.

గురువులు చిత్తాపహరులు కావాలి. విత్తాపహరులు కారాదు.

ఆపేక్ష బంధ కారణం. ఉపేక్ష మోక్ష కారణం.

మానసిక దౌర్బల్యమున్న వారు అన్నింటియందు అపజయమును పొందుతారు.

నీవు మనస్సును దైవము వైపు మరల్చినచో బంధ విమోచన కలుగుతుంది. ప్రకృతి వైపు మరల్చితే బంధం ఏర్పడుతుంది.

కర్తవ్య కర్మలను సరిగా నిర్వర్తించుటే తపస్సు.

మానవత్వంలో దివ్యతత్వమును ప్రకటింప చేయుటయే విద్య యొక్క ప్రధాన లక్ష్యం.

కోరికలు తరిగితే ఇచ్ఛాశక్తి పెరుగుతుంది.

నీలోని దుర్భావములను దూరము చేసుకోకుండా ఎన్ని సాధనలు చేసినప్పటికీ ప్రయోజనము లేదు.

పారాయణ కంటే ఆచరణ ముఖ్యం.

సేవలో పాల్గొనడం ద్వారా అహంకారము నిర్మూలించబడుతుంది.

:: **ఆరోగ్యం గురించి** ::

దేహము, ఆత్మయొక్క నివాస స్థానము. కాబట్టి ఆ దేవాలయమును తగిన భద్రత, పోషణలతో చూచుకొనవలెను. "దేహో దేవాలయః ప్రోక్తః జీవో దేవ సన్నాతనః"

మంచి పనులు చేయటానికీ, మోక్షాన్ని పొందటానికీ ఈ దేహం ఉపయోగిస్తుంది. ("దేహ శక్తి లేని దీనునుకి ఏ విధంగా దైవ చింతన అబ్బుతుంది?" - వేమన).

ఆకలి అనే రోగమునకు అన్నమే ఔషధము.

దేహాన్ని తుచ్ఛమైనదిగా భావించకండి. దానిని అతిగా లాలించడమూ తప్పే.

'రాగము, ద్వేషము' అను విషయములు నీలో ఉన్నంత కాలమూ నీవు ఆరోగ్యవంతుడవు కాజాలవు.

నీకు కోపము, ద్వేషము కలిగినపుడు శరీరములో చిత్రమైన మార్పులు వస్తాయి. రెండు బ్యాటరీల మీద మూడు నెలలు ఒక బల్బును వెలిగించిన ఎంత శక్తి అవుతుందో, ఒక నిముషం కోపము వచ్చినా అంత వృథా అవుతుంది.

### సంకీర్తన

సర్వ రోగాలకూ మనస్సే పుట్టినిల్లు నెమ్మదిగా ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం, జపం, భజన చేయాలి.

అతిగా తింటే తమో గుణం, తక్కువగా తింటే నీరసం, నరముల బలహీనత, జ్ఞాపక శక్తి తగ్గుట సంభవించును.

శాఖాహారం మంచిది. ఇది ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక సాధనకు తోడ్పడుతుంది.

జీవించుటకై భుజింపుము. భుజించుటకై జీవించకు.

దైవ భావముతో శయ్య నుండి మేల్కొనుము.

సదాచారము, సజ్జనసాంగత్యము లేనిదే ఆరోగ్యము సిద్ధించినను నిలువదు.

ఈనాటి మానవుల రోగాలకు మానసిక విశ్రాంతి లేకపోవటమే మూలకారణం.


ఆహారమనగా మనము నోటితో స్వీకరించునది మాత్రమే గాక ఇతర ఇంద్రియములతో అనగా కన్ను, ముక్కు, చెవి.. వీటితో స్వీకరించునవి కూడా విశిష్టముగా ఉండవలెను. అదే సాత్వికాహారమని బాబా వారు చెప్పిరి.

ఆరోగ్యానికి శరీర శుద్ధి అవసరము. ఆనందానికి ఆత్మశుద్ధి ప్రధానము.

:: **దైవ సాన్నిధ్యానికి పది సూత్రాలు** ::

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి" జన్మభూమి కన్న తల్లి వంటిది. ప్రతీ మానవుడు దేశాభిమానము కలిగి వుండాలి.

ఏ మతాన్ని ద్వేషించక సర్వ మతాలను గౌరవించాలి. **సశేషం..**



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# పనుల నాణ్యతపై ప్రభుత్వానికి నివేదిక

## క్వాలిటీ కంట్రోల్ ఈఈ సత్యనారాయణ

కొయ్యూరు : గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నామని ఆశాఖ క్వాలిటీ కంట్రోల్ విభాగం రాష్ట్ర ఈఈ జేవి.సత్యనారాయణ తెలిపారు. మండలంలో పలు అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా రూ.కోటి వ్యయంతో రావణాపల్లి, కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న కిచెన్‌కమ్ డైనింగ్ హాలు నిర్మాణాలను పరిశీలించారు. అలాగే కొయ్యూరులో నిర్మించిన జిసిసి ఎంఎల్‌ఎస్ పాయింట్‌ను పరిశీలన జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐటిడిఏల పరిధిలో జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పనులను తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామన్నారు. ఏ అభివృద్ధి పనైనా పది కాలాల పాటు పదిలంగా ఉండాలని సంకల్పంతో ఈ విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ డిఈ పాపయ్య, ఏఈ రమేష్‌లు ఉన్నారు.

# పశువుల సంతతో దుర్భర ప్రయాణాలు

## స్పందించకపోతే సంతను అడ్డుకోవడమే దారి



నర్సీపట్నం : పశువుల సంత నిర్వహణతో వేములపూడిలోని ప్రతీ వారం ప్రయాణాలు దుర్భరమవుతున్నాయని ప్రజాప్రతినిధులు, అధికారులు మండల పరిషత్ సమావేశంలో మొత్తుకున్నా స్పందించడం లేదు. ఇటీవల అక్కడ విధుల్లో చేరిన వెటర్నరీ డాక్టర్ ప్రదీప్ ఆ దృశ్యాలను చూడలేక పలుమార్లు ప్రజాప్రతి నిధుల దృష్టికి తెచ్చారు. అయినా ఫలితం లేదు. పక్కనే ఉన్న స్థలాన్ని లేదా చిటికలూరు దుగ్గాడ మధ్యలో ఉన్న ప్రాంతంలో సంత నిర్వహించాలని ఎంపిపి సుకల రమణమ్మ ఎంపిడిఓకి ఆదేశించారు. ఇది కార్యాచరణకి రావడం లేదు.


బుధవారం జరిగిన మండల సమావేశంలో యరకన్నపాలెం మాజీ సర్పంచ్ సుర్ల సత్యనారాయణ ఎంపిపికి మొరపెట్టు కున్నారు. డాక్టర్ ప్రదీప్ సంతకు సంబంధించిన వీడియలను చూపించారు. ఆందోళన, సంతను అడ్డుకోవడమే ఇంక మిగిలిందని పలువురు భావిస్తున్నారు. అదే సరైన మార్గమని అందరూ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.

**అత్యవసరంగా సంత మార్చాలి:**

ప్రతీ బుధవారం పశువుల సంత నిర్వహణ అందరికీ బాధాకరంగా మారింది. పశువులకు కనీసం జాగ్రత్తలు తీసుకోకుండా రవాణా చేయడం వల్ల చిన్నవి చనిపోతున్నాయి. గ్రామంలోనే మరొక స్థలంలోనే సంతను ఉంచాలని కోరుతున్నారు.



**డా.ప్రదీప్‌కుమార్**
**పశువైద్య సహాయ శస్త్ర చికిత్స నిపుణులు, వేములపూడి**



**సుకల అప్పలనాయుడు**
**సీనియర్ టీడీపీ నాయకులు**

**ప్రజలు ఇబ్బందులు దృష్ట్యా తప్పదు**

కనీసం వాహనాలను సంతలోకి రాకుండా కొంత కాలం ఆపాలి. పోలీసు, రవాణా, వెటర్నరీ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకుంటేనే ఫలితం ఉంటుంది. అవసరమైతే మా సహకారం ఇస్తాం.



**బోళెం రాంప్రసాద్**
**ఎంపిటిపి, వేములపూడి**

**వేములపూడికే తలమానికం:**

వేములపూడి గ్రామానికే తలమానికం ఈ సంత. ప్రజలు ఇబ్బంది పడకుండా వేరే స్థలానికి మార్చాలని కోరడంలో తప్పు లేదు. తుది నిర్ణయం గ్రామస్థులదే కాబట్టి అందరూ సహకరించాలి.

# ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

## ఎంపీపీ సుకల రమణమ్మ

నర్సీపట్నం : ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిపి సుకల రమణమ్మ సూచించారు. బుధవారం జరిగిన మండల సర్వసభ్యసమావేశ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ప్రస్తుతం అమల్లో ఉన్న 110 పథకాలను క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. పల్లెనిద్ర, మనం గ్రామం మన విశాఖ కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో అధికారులు హాజరవ్వాలని ఆదేశించారు. చాలా శాఖల నుంచి అధికారులు హాజరుకాకపోవడం వలన ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు, వాటి వివరాలు చాలా మందికి తెలియడం లేదన్నారు. అన్ని శాఖల నుండి ప్రభుత్వం ఏఏ పథకాలను ప్రజలకు అందిస్తుందనే వివరాలను పూర్తిస్థాయిలో కార్యాలయానికి నివేదికను అందజేయాలని ఆమె కోరారు. నర్సీపట్నంలోని శారదానగర్‌లో బైపాస్ రోడ్డుకు సంబంధించి నాలుగున్నర కోట్లతో



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న ఎంపిపి సుకల రమణమ్మ

సిమెంట్ రోడ్డు, తారురోడ్డును నిర్మించేందుకు అనుమతులు వచ్చాయన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలించేందుకు కేంద్ర బృందం వస్తునందున క్షేత్రస్థాయి ఏర్పాట్లను చక్కగా చేయాలని సిబ్బందికి సూచించారు. పశుగ్రాస క్షేత్రాలు ప్రతీ గ్రామంలో ఉండేలా చూడాలన్నారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాలు పనులు వేగవంతం చేయాలన్నారు. ఎక్సైజ్‌శాఖ అనవసర రాద్దాంతం చేయకుండా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించిన తర్వాతే ప్రజలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. యరకన్నపాలెం శివారు వేములపూడి పంచాయతీ బంగారయ్యపాలెంకు బస్సును నడిపే విషయంలో ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ వివి.రమణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 1000 వరకు అడండల్ సమస్యలు పరిష్కరించామని తెలియజేశారు. వేములపూడి సంత విషయమై యరకన్నపాలెం మాజీ సర్పంచ్ సుర్ల సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బిహెచ్‌వి.రమణబాబు, జెడ్పీటీసీ సురవ్ణలత, ఇతర మండలశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకై కేంద్ర నిధులు విడుదల

## ఆర్‌విఎం పివో శివరామ్‌ప్రసాద్

కొయ్యూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక లసదుపాయాలు కల్పించేందుకు వీలుగా కేంద్రం నిధులు విడుదల చేసిందని రాజీవ్‌విద్యామిషన్ జిల్లా పివో పి.శివరామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ నిధులతో అన్ని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 7వ ఎంఇఒలతో సమావేశమై సమస్యలను గుర్తిస్తామన్నారు. ముందుగా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు అక్కడ నెలకొన్న సమస్యలను ఎంఇఒ దృష్టిలో ఉంచామన్నారు. వాటిపై ఎంఇఒ వివరాలు తీసుకుని తమకు అందజేస్తారని చెప్పారు. జిల్లాలో 34 కేజిబివిలలో ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ కోసం కలెక్టర్ అనుమతి ఇచ్చారన్నారు. 11 కేజిబివిలలో హీటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటికి డ్వామాతో పాటు ప్రత్యేక ప్యాకేజీ నిధులను ఇస్తారన్నారు. ఈ ఏడాది నవంబర్ చివరి నాటికి పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎక్కువ మార్కులు పొందిన ఐదుగురిని ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. అక్టోబర్‌లో జరిగే ఒలంపియాడ్‌కు పది మంది బాలికలకు ఎంపిక చేశామన్నారు. సైన్స్, గణితంలో వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. పదవీ విరమణ చేసిన ఎంఇఒలు లేదా ఆంగ్లం బోధించే వారు ఉంటే వారిని కేజిబివిల్లోకి తీసుకుంటామన్నారు. రోజుకు మూడు పీరియడ్లు బోధన చేయాలని, నెలకు రూ.15వేలు ఇస్తామన్నారు. కస్తూర్భా పాఠశాలల్లో బాలికల చురుగ్గా విద్యాభ్యాసం చేసేందుకు వీలుగా సైకియాట్రిస్టులను నియమిస్తామన్నారు. వారికి నెలకు రూ.35వేలు ఇస్తామని తెలిపారు. వారు వస్తే విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ ఏడాది 13 మందిని త్రిపుల్ ఐటికి పంపామన్నారు. మున్ముందు కనీసం 30 మందిని త్రిపుల్ ఐటికి పంపించేందుకు చూస్తున్నామన్నారు. బోదనపై సిఆర్‌టిలకు రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. మన్యంలో 8, మైదానంలో 3ఎస్‌వో పోస్టులు ఖాళీలున్నాయని, వాటిని వారంలో భర్తీ చేస్తామన్నారు. ఈయన వెంట ఎంఇఒ బోడంనాయుడు, ఇన్‌చార్జి ఎస్‌ఒ ప్రసన్న ఉన్నారు.




విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్‌విఎం పివో శివరామ్‌ప్రసాద్

# పింఛన్లు అందక వృద్ధుల పాట్లు

రావికమతం : ఆరో తేదీ వచ్చినా కొత్తకోట గ్రామంలో పింఛన్లు అందక పలువురు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా 1వ తేదీనే వచ్చే పింఛన్లు ఈ నెల 5వ తేదీ దాటినా ఎవ్వరికీ అందలేదు. ఆ గ్రామంలో 1,450 మంది పింఛన్‌దారులున్నారు. ఒకటో తేదీ నుంచి వారు రోజూ పంచాయతీ కార్యాలయానికి రావడం, ఎండలో తిరిగిపోవడం చేస్తున్నారు.

తమను నిత్యం తిప్పుతున్నారంటూ వృద్ధులు గర్రెడ్డి రాములమ్మ, ఎత్తుల చినమ్మలు, గుమ్ముడు చినమ్మలు తదితరులు ఆందోళన చెందుతున్నారు. మెషీన్‌లో సమస్య రావడంతో పింఛన్ బట్వాడా చేయలేకపోయామని దీన్ని సరి చేసి పింఛన్ అందిస్తామని కార్యదర్శి తెలిపారు.

# తైక్వాండోలో యలమంచిలి సత్తా

యలమంచిలి రూరల్ : జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు సత్తా చాటారు. ఈ నెల 3న గాజువాక నడుపూరులోని ఉక్కు కళావేదికలో జరిగిన 36వ సబ్ జూనియర్, జూనియర్ పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు, 14 పతకాలు సాధించారు. వీటిలో 6 స్వర్ణం, 3 రజితం, 5 కాంస్య పతకాలున్నాయి. సీనియర్ మహిళా విభాగంలో గేదెల జ్యోతి, సబ్ జూనియర్, బాలికల విభాగంలో తుమ్మపాల శ్వేత, ఎస్.త్రిశాలి, జి.లయ, శ్రీవృషాగ్, జూనియర్ బాలుర విభాగంలో కె.కరుణ్‌కుమార్‌లు బంగారు పతకాలు సాధించారు.

జూనియర్ విభాగంలో జి.సాయిదుర్గా, శ్రీరమ్య, జి.లోహిత్‌లు రజిత పతకాలు సాధించగా జూనియర్ బాలికల విభాగంలో సున్మిత పట్నాయక్, బి.మల్లేశ్వరి, బాలుర విభాగంలో ఎ.రవిజేత, గణేష్, ఎ.సూర్యసాయి, ఇంద్రసేనారెడ్డిలు కాంస్య పతకాలు సాధించారు. విజేతలను తైక్వాండో ఇంటర్‌నేషనల్ రిఫరీ పి.అచ్యుతరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.అచ్చింనాయుడు, యలమంచిలి తైక్వాండో క్లబ్ ఉపాధ్యక్షులు రిక్కీరేడ్, కోచ్ నగిరెడ్డి సత్యనారాయణలు అభినందించారు.

# ఆశ వర్కర్లకు ఆరువేలు ఇవ్వాలి




ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లు

నర్సీపట్నం : ఆశ వర్కర్లకు కనీస వేతనం ఆరు వేలు ఇవ్వాలంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బీమా, పిఎఫ్, ఇఎస్ఐ, మంచినీరు, మరుగుదొడ్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పిహెచ్‌సిలో ఖాళీల భర్తీ చేయాలని, చంద్రన్న సంచార చికిత్స పారితోషకం పెంచాలని కోరారు. 5 సంవత్సరాల యూనిఫాం ఎలవెన్స్ చెల్లించాలని కోరారు. పి.వెంకటలక్ష్మి, ఎం.లోవలక్ష్మి, సిహెచ్.అమ్మాజి, పి.శారదా ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. సంఘం సిఐటియు అధ్యక్షులు డి.సత్తిబాబు పాల్గొన్నారు.

# నాటి తరాల ఆహారపు అలవాట్లను అలవర్చుకుందాం



వేపాడ: ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు వీలుగా నాటి తరాల ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఆర్ ఉషారాణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో 36వ జాతీయ పోషణ వారోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటికింపైన ఆహారం కోసం వెంపర్లాడుతూ మనిషి తన ఆయుష్షు ప్రమాణాలను తగ్గించుకుంటున్నారన్నారు. బిడ్డ గర్భంలో ప్రవేశించినప్పటి నుండి తల్లి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకో గలిగితే బిడ్డతోపాటు తల్లి కూడా క్షేమంగా, ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రభుత్వం కోట్లాదిరూపాయలు వెచ్చించడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికలకు పౌష్టికాహారం అందిస్తున్నందున సద్వినయోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఎంపిడిఒ వి.లక్ష్మి మాట్లాడుతూ చక్కటి ఆహారపు అలవాట్లు చేసుకుంటే అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. పోషకాహార నిపుణురాలు దాసరి దుర్గ మాట్లాడుతూ ఆకు కూరలు, పప్పుదినుసులు, రాగి సంకటి, జొన్న అన్నం, గంటెలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలన్నారు. రోడ్లపై అమ్ముతున్న ఫాస్ట్‌ఫుడ్స్ జోలికి పోరాదని, వాటివల్ల ఆరోగ్యం దెబ్బఇని ఆస్పత్రిపాలవుతారన్నారు. గ్రామసర్పంచ్ నిరుజోగి జగ్గమ్మ మాట్లాడుతూ నాటితరం ప్రజలు పౌష్టికాహారానికి ప్రాధాన్యత నివ్వడం వల్లే ఒక్కో స్త్రీ పదిమంది వరకు సంతానంకంటూ ఆరోగ్యవంతంగా ఉండేవారన్నారు. అలాగే పుట్టిన ప్రతిబిడ్డకు కనీసం ఆరేడు నెలల వరకు తల్లిపాలు పట్టేవారిని ఆ తరాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంతమంది పిల్లలకు జన్మనిచ్చినా ఇంటివద్దే ప్రసవించేవారు తప్ప ఆస్పత్రికి వెళ్లే వారుకాదన్నారు. మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి, వెలుగు ఎపిఎం ఎ.వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వేచలపురామకృష్ణమ్మ, వినీశసుందరి, ఎంపిటిసి గుమ్మాల దేముడమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరబాల, బాలికలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛభారత్ పక్షోత్సవాలు

వేపాడ: మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక గంగ చెరువులో జలహారతి కార్యక్రమం నిర్వహించారు. చెరువులు, నదులు, కాలువలు కలుషితం చేయబోమని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండలంలోని దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో వారిని బడిబాట పట్టించేందుకు పాఠశ్యాల ఉపాధ్యాయులు తాడి రాంబాబు తదితరులు బుధవారం పోతుబంది పాలెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులను కలసి గైర్హాజరువుతున్న పిల్లలను బడికి పంపించాల్సిందిగా చైతన్యపర్చారు. గుణాత్మక విద్యనందించి విద్యార్థుల భవిష్యతను తీర్చిదిద్దుతామని ఉపాధ్యాయులు భరోసా ఇవ్వడం వారి పిల్లలను బడికి పంపించడానికి తల్లిదండ్రులు అంగీకరించారు.



బొద్దాంలో జలహారతినిస్తున్న విద్యార్థులు

# బాధిత కుటుంబాలకు చంద్రన్న భీమా అందజేత



చంద్రన్న భీమా తక్షణ సాయం అందిస్తున్న దృశ్యం

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి, వేపాడ గ్రామాల్లోని రెండు బాధిత కుటుంబాలకు బుధవారం చంద్రన్న బీమా తక్షణ సాయంను అందజేశారు. కుమ్మపల్లి గ్రామానికి చెందిన చంద్రన్న బీమా సభ్యుడు కెల్లకృష్ణ (36) అనారోగ్య కారణాలతో మృతి చెందగా నామినీ మేనకోడలైన లక్ష్మీకి రూ.5వేల నగదును, వేపాడ గ్రామానికి చెందిన చీపురుపల్లి లక్ష్మీ(37)గుండె జబ్బుతో మృతి చెందగా ఆమె కుమార్తె అరుణకు రూ.5వేలు నగదును తక్షణసాయంగా అందజేసినట్లు వెలుగు ఎపిఎం ఎ.వెంకటరమణ తెలిపారు. మిగిలిన సొమ్మును బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర వరలక్ష్మీ, సిసిలు బి.సన్యాసి, బి.ఎ.నాయుడు, ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# 9న జాతీయ లోక్ అదాలత్

విజయనగరం : ఈనెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ ఎం. శ్రీహరి తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఉన్న న్యాయ సేవ సదన్ భవనంలో ఆ రోజు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అదాలత్‌లో మోటారు వాహనములు ప్రమాద కేసులు, బ్యాంక్‌లకు సంబందించినవి, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎస్.ఐ. ఏక్టు, ఎక్సయిజ్, కుటుంబ కేసులు, లేబర్ తగాదాలు, సివిల్ తదితర కేసులు పరిష్కరించనున్నట్లు తెలలిబీపారు. కక్షిదారులు ముందుకువచ్చి రాజీ ద్వారా తమ కేసులు పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ తీర్పే తుదితీర్పని, అప్పీల్‌కు కూడా అవకాశం లేదన్నారు.

ఈ అదాలత్‌లో సత్వర న్యాయం లభిస్తుందన్నారు. కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరగవద్దని, సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దన్నారు.

# రాధాకృష్ణన్ బోధనలను ఆదర్శంగా తీసుకోవాలి : రాధమ్మ



అమలాపురం : అమలాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయిని ఎస్.ఎల్.వి.బాల అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా సామాజికవేత్త బి.ఎస్.రాధమ్మ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బోధనలను, ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులు తీర్చిదిద్దిన పౌరులంతా గొప్పవాళ్లు కావాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది శాంతికమల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు మంచి అవగాహన కలిగి విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని ఎస్.ఎల్.వి.బాల మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిస్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు జి.వి.రావు, ఎం.సుబ్బలక్ష్మి, జి.రత్నంలను రాధమ్మ, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అలాగే వివిధ రంగాల్లో పదవులు నిర్వహిస్తూ ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపులో విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన ప్రముఖ సామాజికవేత్త రాధమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు పట్నాల వెంకటరమణ, సమ్మర్ కోచింగ్ విద్యార్థులు గూడపల్లి మీన, లయ, కామన ప్రదీప్‌గౌడ్, మల్లిక్, రామ్‌సాయి, ఆర్.సౌమ్యలు, తల్లిదండ్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుడుపూడి వెంకటేశ్వరరావు, ఎం.ఎల్.ఎన్.మూర్తి, జి.హనుమంతరావు, బి.సత్యనారాయణ, హరిహరబాబు, ఎలిజిబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన కేంద్రంగా గాంధీభవన్

## – పిఆర్‌జి ప్రిన్సిపాల్ కృష్ణ



కాకినాడ : మహాత్మ గాంధీ జీవితంపై పరిశోధన చేసేందుకు నగరంలోని గాంధీభవన్ ఎంపిక చేయనున్నట్లు పిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ చప్పిడి కృష్ణ తెలిపారు.దీనికి సంబంధించి త్వరలోనే అవగాహన ఒప్పందం చేసుకుంటామని కృష్ణ పేర్కొన్నారు. బుధవారం గాంధీ భవన్ వ్యవస్థాపకుడు డా.తనికెళ్ళ సత్యనారాయణ మూర్తి వర్ధంతి సందర్భంగా మహర్షి సాంభమూర్తి వికలాంగ పాఠశాల బాలికలకు ఏర్పాటు చేసిన అన్నవితరణ కార్యక్రమానికి డా.చప్పిడి కృష్ణ ముఖ్య అతిధిగా హజరైతనికెళ్ళ చిత్ర పటానికి పూలమాల కేశారు.ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ భవన్‌లో గాంధీ చిన్ననాటి నుండి నిర్యాణం అయ్యే వరకూ సేకరించిన చిత్ర పటాలు తనను ఎంతగానో ఆకర్షించాయన్నారు. తమ కళాశాల స్కాలర్స్‌కు గాంధీ జీవితంపై పరిశోధనకు గాంధీ భవన్‌కు పంపుతామన్నారు.గాంధీ జీవితం పరిశోధనకు ఈ గ్రంధాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో గాంధీ భవన్ అధ్యక్షుడు దంటు సూర్యారావు, ప్రొఫెసర్లు ఐదోసగిరిరావు, ఆలపాటి శ్రీనివాస్, సబ్బెళ్ళ గంగిరెడ్డి, పెంటపాటి చంద్రశేఖర్, అల్లూరి సురేంద్ర, కలికేశ్వరరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన ఎలక్షన్ కమీషనర్ భన్వర్ లాల్

అన్నవరం : .తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ భన్వర్ లాల్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ ఎఇఓ ప్రసాద్ స్వాగతము పలికారు. దర్శనానంతరము వేదపండితుల మహదాశీర్వచనము అందించగా ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ పిఆర్వో తులా రాముడు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ధర్మకర్తల పాత్ర, బాధ్యతలు తెలియజేసేందుకే శిక్షణ తరగతులు

అన్నవరం : సనాతన ధర్మం, దేవాలయ సంప్రదాయాలు, దేవాదాయ చట్టం, దేవాలయ పరిపాలనా విధానము, ధర్మకర్తల పాత్ర, బాధ్యతలు తెలియజేసి.. వారిలో అవగాహన కల్పించేందుకు అన్ని దేవాలయాల ధర్మకర్తల మండలి సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట దేవాలయ పాలన సంస్థ డైరెక్టర్ సి.విజయ రాఘవాచార్యులు తెలిపారు. జిల్లాలోని కాకినాడ డివిజన్ పరిధిలోని దేవస్థానాల్లో ఇటీవల నియమించిన ధర్మకర్తల మండలి సభ్యులకు రెండ్రోజుల శిక్షణ కార్యక్రమాలను అన్నవరంలో ప్రారంభించారు. సత్యగిరిపై విష్ణుసదన్‌లో నిర్వహించిన తరగతులను విజయరాఘవాచార్యులు, దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్ జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా ముద్రించిన దేవాలయ ధర్మకర్తల కరదీపికను వారు ఆవిష్కరించారు. అయితే తరగతులకు కనీస స్పందన కనిపించలేదు. పది మందిలోపే ధర్మకర్తలు హాజరు కావడం గమనార్హం.

# రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## అమలాపురం డిఎస్‌పి ప్రసన్నకుమార్



రావులపాలెం : బుధవారం అమలాపురం డిఎస్‌పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యా సాగర్, ఆర్టీఓ అధికారులు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణా చర్యల్లో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రమాద స్థలాన్ని గుర్తించేందుకు డ్రోన్ కెమేరాల సహాయంతో రావులపాలెం బ్రిడ్జి నుండి గోపాలపురం బ్రిడ్జి వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర సమీక్షించారు. ఇందులో భాగంగా 7 బ్లాక్ స్పాట్ జోన్‌లను గుర్తించినట్లు ప్రసన్నకుమార్ తెలిపారు. ఆ ప్రదేశాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు, వాహన చోదకులు వేగ నియంత్రణ బారికెడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ రహదారిపై ఇరువైపులా లారీలు వగైరాలు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయరాదని, నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని హెచ్చరించారు. ప్రత్యేకాధికారులుగా మండపేట ఆర్టీఓ జి సంజీవ్‌కుమార్, కత్తిపూడి ఆర్టీఓ ఆర్. రాజేంద్ర ప్రసాద్, హైవే అధారిటీ సిబ్బంది, ఆర్టీఓ అధికారి పరంధామరెడ్డిలు పరిశీలించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## సిఐ బొక్కా పెద్దిరాజు



రావులపాలెం : స్థానిక సత్యసాయి డిగ్రీ కళాశాలలో బుధవారం సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తన సిబ్బందితో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులనుద్దేశించి పెద్దిరాజు మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పివిధంగా నడుచుకొని తమ తమ భవిష్యత్తులో బంగారు బాట వేసుకోవాలని విద్యార్థులు తమ నిర్దేశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

# తెదేపా పాలనలో

## అంబేడ్కర్ విగ్రహాలపై దాడులు పెరిగాయి

**మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్**

తాళ్లరేవు : దళితుల అభివృద్ధిని చూడలేని అగ్రవర్ణాల వారు కొందరు అంబేడ్కర్ విగ్రహాలను ఎంచుకుని ధ్వంసం చేస్తున్నారని, తెదేపా పాలనలోనే ఈ దాడులు పెరిగాయని అమలాపురం మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ అన్నారు. మండలంలోని సుంకరపాలెం రవి జూనియర్, డిగ్రీ కళాశాల ఎదుట జరుగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అంబేడ్కర్ విగ్రహం ధ్వంసానికి గల కారణాలను మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు, కాశీ లక్ష్మణస్వామి, జక్కల ప్రసాదబాబు, దడాల బుజ్జిబాబులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హర్షకుమార్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని, తన పరిధి కాకపోయినా దళితుల సమస్యలపై జోక్యం చేసుకున్న ఐ.పోలవరం ఎస్సైపై, కేసును నిర్వీర్యం చేసేందుకు వెనుక నుంచి కృషి చేస్తున్న నాయకులపై, కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలన్నారు.

ఇటువంటి దాడులు ఎక్కడ జరిగినా దళితులంతా ఐక్యతతో సమస్య పరిష్కరమయ్యే వరకూ ఉద్యమిం చాలని ఆయన పిలుపునిచ్చారు. రిలే దీక్షల్లో వస్కా రెడ్డి, గునిపే రాంబాబు, సబ్బితి నాగేశ్వరరావు, దడాల సత్యనారాయణ, దడాల మురళీ, మోర్త కేశవరావు, కాశి వెంకట్రావు, వస్కా కిశోర్‌కుమార్, వాకపల్లి అంబేడ్కర్‌లు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కుడుపూడి శివనారాయణ, కలవల శ్రీను, వైకాపా మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, దొమ్మేటి సామ్యూల్ సాగర్, మోకా మోహనరావు, తెదేపా మండల అధ్యక్షుడు దున్నా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు గౌరి హత్యకు నిరసన

## వెంటనే దోషులను అరెస్టు చేయాలి –సిబిఐ తో విచారణ జరిపించాలి

## – సి.పి.ఎం.డిమాండ్




విశాఖపట్నం : ప్రముఖ జర్నలిస్టు, అభ్యుదయ, లౌకికవాది అయిన గౌరీలంకేష్‌ను కిరాతకంగా కాల్చిచంపడాన్ని నిరసిస్తూ సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేసింది. ఈ హత్య బిజెపి, ఆర్.ఎస్.ఎస్ మతోన్మాద శక్తులకుట్రే. తక్షణం కిరాతకులను అరెస్టు చేయాలి. అలాగే ఈ హత్య వెనుక ఉన్న మతోన్మాదశక్తులపై సిబిఐ చేత సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలిన కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఈ చర్యను ప్రజలు, లౌకిక వాదులు, అభ్యుదయ వాదులు ఖండించాలని కోరుతున్నాం.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత హిందూమతోన్మాదశక్తులు కిరాతక హత్యలకు పాల్పడుతున్నాయి. మొన్న నరేంద్ర దబోల్కర్, నిన్న గోవిందపన్సారే, ఎంఎం కల్బుర్గీలను నేడు గౌరీ లంకేష్‌లను ఈ శక్తులే కాల్చిచంపారు. ఇవన్నీ పథకం ప్రకారం జరిగినవే. కర్ణాటకలో గౌరీలంకేష్ బిజెపి యొక్క అక్రమాలు, మతోన్మాద దాడులను తన పత్రిక ద్వారా వెలుగులోకి తీసుకొస్తుండటంతో దీనిని సహించలేక బిజెపి, ఆర్.ఎస్.ఎస్ శక్తులు కుట్రతో ఈమెను హతమార్చారు. ఈ చర్య అత్యంత రాక్షసత్వమైనది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, వ్యక్తిస్వేచ్ఛను నిలువునా పాతిపెట్టడమే. బిజెపి, ఆర్.ఎస్.ఎస్ శక్తులు పథకం ప్రకారం ప్రగతిశీల వాదులపైన, లౌకికవాదు లపైన, మహిళలపై, దళితులపై, మైనార్టీలపై దాడులు చేస్తున్నది. చట్టాన్ని ధిక్కరించి హత్యలకు పాల్పడుతున్నది. దేశంలో సనాతన మనువాదాన్ని ప్రతిష్టించాలని, తద్వారా రాజకీయ సుస్థిరతను సంపాదించాలని కుట్రతో వెళుతున్నది. రెండోవైపు దేశాన్ని అమెరికాకి తాకట్టు పెడుతూ దేశ ఆర్థిక స్వయం సమృద్ధిని చావుదెబ్బ తీస్తూ దేశద్రోహానికి పాల్పడుతున్నది. వీటిని ప్రశ్నిస్తున్న శక్తులను హతమారుస్తున్నది.

గౌరీ లంకేష్ హత్యకు వ్యతిరేకంగా విశాఖ జిల్లాలోని అభ్యుదయ, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు ఐక్యంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

# మార్కెట్ యార్డులో ఉచిత వైద్య శిబిరం




రావులపాలెం : హెచ్.పి.సి.ఎల్., బొరుకా చారిటబుల్ ట్రస్ట్, "ఖుషి క్లినిక్" ఆధ్వర్యంలో స్థానిక రావులపాడు మార్కెట్ యార్డు నందు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్, గుండె, ఊపిరితిత్తులు, బిపి మొదలగు వ్యాదులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రత్యేకంగా జనప్రియ మల్టి స్పెషాలిటీ దంత వైద్యశాల సౌజన్యంతో డా॥ కె.బి. శ్రీనివాసరెడ్డి దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 104 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరంలో డా॥ ఆర్. లక్ష్మణ్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ కొల్లి శివాజి, పి. అశోక్, యు.వి. జయ, ఎస్. జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరి లంకేశ్ హత్యపై కాకినాడ పాత్రికేయుల నిరసన

## – నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకుని మౌన ప్రదర్శన – కలెక్టరేట్ ముందు ధర్నా.... రాస్తారోకోలు

## – దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



కాకినాడ : కర్నాటకు చెందిన గౌరీ లంకేశ్ పత్రిక ఎడిటర్ గౌరీలంకేశ్‌ను బెంగుళూరులో మంగళవారం ఆమె ఇంటి వద్ద అతి కిరాతంగా కాల్పులు జరిపి హత్య చేసిన సంఘటనపై కాకినాడకు చెందిన పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంజేసి, బుధవారం ఉదయం ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్ ముందు జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే పాత్రికేయులు, మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని వారు డిమాండ్‌చేసారు. ఈ సందర్భంగా పాత్రికేయులపై జరుగుతున్న, పెరుగుతున్న దాడులను నిరశిస్తూ పాత్రికేయులు నల్లరిబ్బన్లు మూతికి కట్టుకుని కలెక్టరేట్ ముందు కొద్ది సేపు మౌనంగా ధర్నా, అనంతరం రాస్తారోకోలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట దాడుల నివారణకమిటీ సభ్యులు వి.నవీన్‌రాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రానురాను పెరుగుతున్న దాడులను అరికట్టడంలో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అవుతున్నాయన్నారు.ఈ తరుణంలో సామాజికంగా జరిగే అనేక దారుణాలను వెలుగులోకి తీసుకొచ్చి వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ప్రయత్నిస్తున్న గౌరి లంకేశ్ వంటి సీనియర్ జర్నలిస్టులపై కేసులు ,అరెస్టులు, చివరికి హత్యలు చేయడానికి కూడా సంఘ విద్రోహశక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఇది దారుణమైన పరిణామమని దీనిని ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.10టి.వి. రిపోర్టర్ శంకర్ మాట్లాడుతూ నిజమైన పాత్రికేయునికి, మీడియా ప్రతినిధికి రక్షణ లేని పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయన్నారు. దీనిని సంఘటితంగా ఎదుర్కొనేందుకు, రక్షణ చట్టాలను సాధించేందుకు మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు ఏకం కావాలని ఆయన కోరారు. ఈ ఆందోళన కార్యక్రమాల్లో సీనియర్ పాత్రికేయులు అల్లుమల్లు ఏలియా, టి.చంద్రశేఖర్, కృష్ణ,తాతాజీ, శ్రీధర్, నాని, హస్సేన్, శిష్టి,మోహన్,సలీం, తదితరులు మాట్లాడారు.ఈ ఆందోళన కార్యక్రమానికి పెద్దఎత్తున కాకినాడలోని వివిధ పత్రికలు, చానల్స్‌కు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

# రత్నగిరిపై పట్టపగలు

## ద్విచక్ర వాహనల చోరి

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం రత్నగిరి పై ద్విచక్ర వాహన దొంగతనాలు మళ్లీ మొదలయ్యాయి... ఈ రోజు ఉదయం కొండపై ఆంధ్రా బ్యాంక్ ఏటియం దగ్గర ఉన్న పార్కింగ్‌లో పెట్టిన ఎపి 22 ఎకె 3199 నంబర్ గల బండి దొంగతనానికి గురైంది...అక్కడ ఉన్న సెక్యూరిటీ తన డ్యూటీ సరిగ్గా చెయ్యకపోవడమే దీనికి కారణం అని బాధితుడు తెలిపాడు. గతంలో కూడా భక్తులు, దేవస్థానం ఉద్యోగుల వాహనాలు కూడా దొంగతనానికి గురయ్యాయి. బాధితుడు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. బాధితుడు శివ అన్నవరం వాస్తవ్యుడు.

# తహసీల్దార్ కార్యాలయం వద్ద

## సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ఆందోళన

భీమునిపట్నం : భీమునిపట్నంలో ఈ రోజు తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ఆందోళన చేపట్టారు ఆశావర్కర్స్‌కు నెలకు ఆరువేలు వేతనం ఇవ్వాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని, గత పది సంవత్సరాలుగా గ్రామస్థాయిలో గర్భవతులు, బాలింతలు, పసిపిల్లల సంరక్షణతోపాటు పరిశుభ్రత కుటుంబ నియంత్రణ, జనన మరణాలు మలేరియా, క్షయ, కుష్ఠు, ఎయిడ్స్ వంటి రోగులకు అందుబాటులో ఉండి నిరంతరమూ సేవలు అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వీరికి వేతనాలు చెల్లించకుండా, పారితోషికం పూర్తిగా చెల్లించకుండా కోతలు విదిస్తున్నారని అన్నారు. కేరళ, బెంగాల్, కర్నాటక, హర్యానా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం చెల్లిస్తున్న పారితోషికాలతో పాటు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు నుండి పారితోషికాలు, గౌరవవేతనాలు చెల్లిస్తున్నాయని భీమిలి డివిజన్ సిఐటియు కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి, రవ్వనర్సింగరావు బాగం లక్ష్మి, ఆశ వర్కర్స్ తహసీల్దార్ కార్యాలయం డి.టి. జయలక్ష్మీకి ఈ విషయాలపై వినతిపత్రం ఇచ్చారు. పనిభద్రత, సిఎస్, ఇఎస్‌ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, చంద్రన్న సంచార చికిత్స బకాయిలు చెల్లించాలని పారితోషికం 300కు పెంచాలని సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యఆరోగ్య సౌకర్యాలు మెరుగు పరచాలని, మంచినీరు, మరుగుదొడ్లు, సమావేశపు గదివంటి మౌలికవసతులు కల్పించాలని ఐదు సంవత్సరాల యునిఫారమ్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని, అర్హులైన వారికి ఎ.ఎన్.ఎం. శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సిఐటియుకు చెందిన నాయకులు, ఆశవర్కర్స్ యూనియన్ నాయకులు టి. అన్నపూర్ణ, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# రెండు జిల్లాల రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం

- భూగర్భ జలాలను వినియోగించి రెండో పంట పండించాలి
- రెండు జిల్లాల రైతాంగంపై సి.ఎం. వరాల జల్లు, జిల్లాకు 25వేల బోర్లు, 25వేల సోలార్ పంపుసెట్లు మంజూరు
- ఉత్తరాంధ్రలో నదుల అనుసంధానం చేపడతాం - ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తాం, తోటపల్లి పాత వ్యవస్థను ఆధునీకరిస్తాం
- ప్రజల్లో జలచైతన్యం పెరగాలి - జలహారతిలో అందరూ పాల్గొనాలి, ప్రకృతి పండగలనూ జరుపుకోవాలి

చీపురుపల్లి జలహారతి సభలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు



విజయనగరం : ఉత్తరాంధ్ర జిల్లాలను సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ప్రాంతంలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అందుబాటులో వున్న నదీ జలాలు, భూగర్భ జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడం, యీ ప్రాంత రైతాంగపు ఆదాయాన్ని పెంచడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైతాంగానికి పలు వరాలను ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రకృతి వనరులైన జలం వంటి వాటిపై ప్రజల్లో ఆరాధన భావం కల్పించి వారిలో జలచైతన్యం తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసిరికి హారతి కార్యక్రమాన్ని చీపురుపల్లిలో తోటపల్లి కుడికాల్వ వద్ద ముఖ్యమంత్రి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి జి.వి.ఆర్.డిగ్రీ కళాశాలలో ఏర్పాటు



చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ ప్రకృతికే మూలం జలం అని పేర్కొంటూ మన పూర్వీకులు, పెద్దలు నదులను పూజించేవారు, ఆరాధించేవారని గుర్తు చేశారు. నదులను పూజించడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. నీటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సి వుందని, జల సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావలసి వుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నీటితోనే మన పిల్లల భవిష్యత్తు, వారికి భద్రత లభిస్తుందన్నారు. జలసిరికి హారతి కార్యక్రమాన్ని వచ్చే రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పంచాయతీల్లో వున్న నీటి వనరుల్లో జరపాలని, ఇందులో అన్ని వర్గాలవారూ భాగస్వాములు కావాలన్నారు.

ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి, సాగునీటికి సమస్యలు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని దీనిలో భాగంగా నదుల అనుసంధానం, చెరువుల్లో పూడికతీత, గొలుసుకట్టు చెరువుల అనుసంధానం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఉత్తరాంధ్రలోని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నాగావళిని-చంపావతి, సువర్ణముఖి, వంశధార నదులతో అనుసంధానం చేస్తామన్నారు. తోటపల్లి పాత ఆయకట్టు వ్యవస్థను ఆధునీకరిస్తామని, తద్వారా ఆయకట్టు చివరి భూములకు సైతం సాగునీటిని అందిస్తామని, ఈ ఏడాదే యీ పనులు చేపడతామన్నారు. తోటపల్లి కాల్వల ద్వారా ఈ ఏడాది 444 చెరువులను నీటితో నింపామని, జిల్లాలోని 9 వేల చెరువులకు నీటిని అందించడం ద్వారా వాటిని నింపాలనేది తమ లక్ష్యమన్నారు.

రాష్ట్రంలో జలవనరులు అధికంగా లభ్యమయ్యే జిల్లాల్లో విజయనగరం కూడా ఒకటని, ఈ జిల్లాలో నదుల్లో లభ్యమయ్యే నీటిని సద్వినియోగం చేసుకోవలసి వుందన్నారు. తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించే దిశగా కృషిచేయాల్సి వుందన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయని, 3.5 మీటర్ల లోతులోనే జలాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని రైతాంగం వినియోగించుకొని రెండో పంట కూడా పండించి ఆదాయం సంపాదించాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు వీలుగా జిల్లాకు 25వేల బోర్లను, సౌరవిద్యుత్తు పంపుసెట్లను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇదే రీతిలో శ్రీకాకుళం జిల్లాకు కూడా మంజూరు చేయనున్నట్టు ప్రకటించారు.

జిల్లా రైతాంగం వ్యవసాయ ఉత్పాదకతపై అధికంగా దృష్టి సారించాల్సి వుందని ముఖ్యమంత్రి కోరారు. పంట దిగుబడులు పెంచుకోవడం, తద్వారా ఆదాయాన్ని పెంచుకోవలసి వుందన్నారు. దిగుబడులు పెంచుకొనేందుకు అవసరమైన నైపుణ్యాన్ని సాధించుకోవలసి వుందన్నారు. మనలో చైతన్యం రావాలని, మన జీవితాలను బాగు చేసుకోవాలన్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో పేదలు అధికంగా వుంటారని, ఈ




రెండు జిల్లాల ప్రజలు ఎంతో మంచివారని ముఖ్యమంత్రి కొనియాడారు. శాసనసభ్యురాలు డా.కిమిడి మృణాళిని కోరిన మేరకు చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సి.ఎం. పలు వరాలు ప్రకటించారు. చీపురుపల్లి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు, కస్తూరిబా పాఠశాలను కళాశాల స్థాయికి పెంపుదల వంటి పలు వరాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కిమిడి కళావెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, ఆర్.వి.ఎస్.కె.రంగారావు, దేవినేని ఉమామహేశ్వరర రావు, జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ డా.శోభా స్వాతిరాణి, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ధనంజయ్ రెడ్డి, జలవనరుల కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బికినీ వేసుకోవడం ఏమైనా నేరమా?



రాఘవేంద్రరావు తన బొడ్డు మీద కొబ్బరి చిప్పలతో కొట్టిన అంశాన్ని హీరోయిన్ తాప్సీ ఓ టీవీ షోలో రచ్చ రచ్చ చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తాప్సీకి, తెలుగు సినీ అభిమానులకు మధ్య కొన్ని రోజుల క్రితం చాలా పెద్ద చర్చ జరిగింది. %జుతీతీశీతీ శ్రీఝఎఅస్త్ర జూశ్రీఝఎవతీ: చీశీ జూశ్రీఝఝఎశ్రీవ ంశీబతీఎవం టశీబఅఎ% ప్రస్తుతం తాప్స హిందీలో 'జుడ్వా 2' అనే చిత్రంలో నటిస్తోంది. ఇందులో అమ్మడు బికినీ అందాలు ఆరబోసింది. తాప్సీ ఎక్స్ ఫోజింగ్ కాస్త ఓవర్ డోస్ అయిందనే విమర్శలు తెలుగు అభిమానుల నుండి వినిపిస్తున్నాయి. నేను బికినీ వేస్తే అదేదో పెద్ద నేరం అయినట్లు మాట్లాడుతున్నారు. సినిమాకు, నేను చేసే పాత్రకు అవసరం కాబట్టే బికినీ వేశాను అంటూ.... ఈ విషయంలో తనను ఆడిపోసుకుంటున్న వారికి తాప్సీ సమాధానం ఇచ్చింది. నామ్ శబానా సినిమాలో పాత్ర కోసం నేను చాలా వెయిట్ లాస్ అయ్యాను. తర్వాత 'జుడ్వా 2' సినిమాలో సెక్సీగా, గ్లామరస్ లుక్ తో కనిపించేందుకు వెయిట్ కొంచెం పెరగాల్సి వచ్చింది. ఇందుకోసం చాలా కష్టపడ్డాను. సినిమాలకు అవసరం అయ్యే పాత్ర కోసమే తాను ఇదంతా చేస్తున్నానని అందరూ అర్థం చేసుకోవాలి అని తాప్సీ అంటోంది. బాలీవుడ్లో తెరకెక్కుతున్న 'జుడ్వా 2'లో వరుణ్ ధావన్, తాప్సీ, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హీరో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి డేవిడ్ ధావన్ దర్శకుడు. 1997లో వచ్చిన 'జుడ్వా' చిత్రానికి ఇది రీమేక్. అప్పట్లో వచ్చిన 'జుద్వా' చిత్రంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించగా...... డేవిడ్ ధావన్ దర్శకత్వం వహించారు. 23 ఏళ్ల తర్వాత అదే దర్శకుడు తన కొడుకు వరుణ్ ధావన్ హీరోగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

## కొడుకు ఎంట్రీపై బాలయ్య ప్రకటన

బాలకృష్ణ వారసుడు నందమూరి మోక్షజ్ఞ త్వరలో తెరంగ్రేటం చేయబోతున్న సంగతి తెలిసిందే. గత రెండేళ్లుగా ఇందుకు సంబంధించిన చర్చ నడుస్తోంది. ఒకానొక సందర్భంలో బాలయ్య ఎక్కడికెళ్లినా.... మోక్షజ్ఞను ఎప్పుడు పరిచయం చేస్తున్నారు అనే ప్రశ్నలు ఎదురయ్యేవి.

అయితే మోక్షజ్ఞ ఎంట్రీ ఎంతో దూరంలో లేదని, వచ్చే ఏడాది జూన్ నాటికి మోక్షు సినిమా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడని బాలయ్య తెలిపారు. బాలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురంలో అభిమానులు మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు నిర్వహించారు.


ఈ సందర్భంగా బాలయ్య ఈ ప్రకటన చేశారు. మోక్షజ్ఞ జన్మదిన వేడుకల్లో బాలయ్య చాలా ఉత్సాహం కనిపించారు. అభిమానులతో కలసి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన స్వయంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నందమూరి అభిమానులు మోక్షజ్ఞ లాంచింగ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, వారందరి కోరికా త్వరలోనే నెరవేరుతుందని చెప్పారు.



## బద్ధకం వద్దు, చెర్రీని చూసి నేర్చుకోండి: ఉపాసన

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ భార్య ఉపాసన పోస్టు చేసిన ఓ వీడియో హాట్ టాపిక్ అయింది. రామ్ చరణ్ తన కుక్కపిల్లలతో కలిసి వాకింగ్ చేస్తున్న వీడియో ఆమె పోస్టు చేశారు. ఈ వీడియో ద్వారా అభిమానులకు హెల్తీ లైఫ్ స్టైల్ గురించి బోధించే ప్రయత్నం చేశారు ఉపాసన. ఉపాసన తన భర్తను ముద్దుగా మిస్టర్ సి అని పిలుస్తుందనే విషయం తెలిసిందే. టీచర్స్ డే సందర్భేగా ఉపాసన ఈ పోస్టు చేశారు. రామ్ చరణ్ నుండి అభిమానులు నేర్చుకోవాల్సిన అంశాలను ప్రస్తావించారు. ఈ వీడియో పోస్టు చేసిన ఆమె.... 'మిస్టర్ సి తనకు ఇష్టమైన వాటితో నడచివెళ్తున్నారు. హెల్తీ లైఫ్ స్టైల్‌కు కావాల్సిన లక్ష్యాలను మనకు నేర్పుతున్నారు. మన జీవనశైలిలో బద్ధకంగా ఉండటం ఓ వ్యాధి లాంటిదే. కాబట్టి, నడవండి' అని ఆమె పోస్టు చేశారు. రామ్ చరణ్‌ను పెళ్లాడిన సమయంలో కాస్త లావుగా ఉన్న ఉపాసన... తర్వాత చాలా మారింది. చెర్రీని చూసి ఇన్స్‌స్పైర్ అయి ఫిట్ నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది.

## బాలయ్య 103 మూవీ నాదే...



ఈ సమాజంలో ఎవరి విషయంలో అయినా మంచి కంటే చెడు ఎక్కువ ప్రచారం జరుగుతోంది. బాలయ్య విషయంలోనూ అలాంటి దుష్ప్రచారమే జరిగింది అని అభిప్రాయ పడ్డారు దర్శకుడు పూరి జగన్నాథ్. బాలయ్యతో ఆయన చేసిన 'పైసా వసూల్' చిత్రం మంచి వసూళ్లతో రన్ అవుతున్న నేపథ్యంలో ఆయన మీడియాతో ముచ్చటించారు. బాలయ్య ఎంతో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, ఆయనది ఎంతో మంచి మనసు అని..... బాలయ్యను దగ్గరగా చూస్తే ఎవరైనా లవ్‌లో పడిపోతారు. అంత జెన్యూన్ పర్సన్‌ని నేనింత వరకూ చూడలేదు. నేనే కాదు, మా యూనిట్‌లో అందరూ ఆయనతో లవ్‌లో పడిపోయారు అని పూరి తెలిపారు.

నేను "బాలకృష్ణ?గారూ" అంటే ఆయన ఒప్పుకోరు. "నో.. 'బాలా' అని పిలువ్" అంటా రు. ఆయనతో నాకు బాగా సింగ్ అయింది. ఆయన చాలా డిసిప్లిన్ గా, పంక్చువాలిటీతో ఉంటారు. నేను పని విషయంలో డిసిప్లిన్డ్‌గా ఉంటా....అందువల్ల ఆయనతో బాగా సింక్ అయింది అని పూరి తెలిపారు. బాలయ్య సెట్స్‌లో అందరితో చాలా జాలీగా ఉంటారు. రాగానే అందరినీ విష్ చేస్తారు. వెళ్లేపుడు అందరికీ బై చెప్పి వెళతారు. ఆయన గురించి చెప్పడానికి ఇలా చాలా విషయాలున్నాయి. కానీ వీటి గురించి ఎవరూ పట్టించుకోరు.... ఆయన ఎవర్నో కొట్టారనేది మాత్రం బాగా ప్రచారం చేస్తారు అని పూరి తెలిపారు. బాలయ్య చాలా ఎనర్జిటిక్ గా ఉంటారు. ఆయన యాక్షన్ సీన్లు చేసేప్పుడు మాత్రం భయపడేవాడ్ని. వెనుకా ముందూ చూసుకోకుండా దూకేస్తుంటారు. అలాంటప్పుడు ఆయనకు ఏమైనా అవుతుందేమోనని భయం ఉండేది అని పూరి చెప్పుకొచ్చారు. సినిమా 5 వారాల ముందు రిలీజ్ చేయడానికి కారణం... ఇతర సినిమాలకు ఇబ్బంది కలగకూడదని, తాము థియేటర్ల విషయంలో ఇబ్బంది పడకూడదనే. సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోందని తెలిపారు.

# మత్తు మందుల కేసులో కొత్త కోణం !

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా పెనుదుమారం రేపడమే కాదు తెలుగు సినీపరిశ్రమను అతలాకుతలం చేసిన మత్తుమందుల వ్యవహారం ఇక ముగిసిన అధ్యాయమేనా! కొద్దిరోజులుగా ఈ కేసులో ఎలాంటి అలికిడీ లేకపోవడంతో అందరి మదిలో మెదులుతున్న అనుమానం ఇది. ఒత్తిడికి తలొగ్గి కేసు పక్కన పెట్టారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే బయట ప్రచారం ఎలా ఉన్నా మాదకద్రవ్యాల కేసులు దర్యాప్తునకు ఆబ్కారీశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారు. హడావుడి లేకుండా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ దర్యాప్తులో మరో ముగ్గురు సినీతారలకు కూడా మత్తు ముఠాతో సంబంధముందని గుర్తించినట్లు తెలుస్తోంది. చట్టబద్ధంగా వీరిపై చర్యలు తీసుకోవాలంటే మరికొన్ని ఆధారాలు కావాలి కాబట్టి ఆ దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. సరైన సమయంలో వీరిని కూడా పిలిపించి వాంగ్మూలం నమోదు చేసే ఆలోచనతో ఉన్నారు.

విదేశాల నుంచి ఎల్.ఎస్.డి. దిగుమతి చేసుకుంటూ సరఫరా చేస్తూ పట్టుబడ్డ కెల్విన్ ముఠాను విచారించినపుడు విస్తుగొలిపే వాస్తవాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా తెలుగు సినీపరిశ్రమకు చెందిన పలువురు తారలకు కూడా కెల్విన్ మత్తుమందులు సరఫరా చేసినట్లు వెల్లడైంది. మొత్తం 11 మందిని ఆబ్కారీ అధికారులు విచారించారు. ఇది సంచలనం సృష్టించింది. దాంతో పరిస్థితి చక్కదిద్దేందుకు రంగంలోకి

## ఆధారాల సేకరణలో సిట్

దిగిన సినీపెద్దలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. పరిశ్రమ పరువు పోతోందని వాపోయారు. ఆబ్కారీ అధికారులు విచారించిన 11 మందితో పాటు ఇంకా పలువురికి మత్తు మందులతో సంబంధం ఉందని, కానీ ఉన్నతస్థాయిలో వచ్చిన ఒత్తిళ్ల కారణంగా వారిని పక్కనపెట్టారనే వాదన తెరపైకి వచ్చింది. కొంతకాలంగా దర్యాప్తులో స్తబ్ధత నెలకొనడం కూడా అ అనుమానాలకు బలం చేకూర్చింది. బయట ఎన్నిరకాల వాదనలు వినిపిస్తున్నా ఆబ్కారీ అధికారులు మాత్రం తమపని తాము చేసుకుంటూ వెళుతున్నామని చెబుతున్నారు. సినీతారల విచారణలో వెల్లడైన అంశాలు, ఆ తర్వాత జరిగిన దర్యాప్తులో బయటపడ్డ విషయాల ఆధారంగా మరో ముగ్గురు సినీతారలు కూడా మత్తు వలలో చిక్కుకున్నట్లు గుర్తించారని సమాచారం.

### పెద్ద కుటుంబాల వారే..


ఈ ముగ్గురిలో ఒకరు ప్రముఖ హీరోయిన్ కాగా మరో ఇద్దరు తెలుగు సినీపరిశ్రమలో పెద్ద కుటుంబాలకు చెందిన వారున్నారని విశ్వసనీయ సమాచారం. అగ్ర హీరోయిన్‌లలో ఒకరుగా చలామణి అవుతున్న ఓనటి కొకైన్ వాడుతున్నట్లు తెలుస్తోంది. ఆమె మత్తుమందులు వాడుతుండగా తీసిన ఆరు వీడియో దృశ్యాలను ఆబ్కారీ అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం నిర్వహించిన ఒక సినీవేడుకలో



బహిరంగంగానే మత్తుమందులు తీసుకున్నట్లు, అదుపు తప్పి పడిపోతే మరో నటుడు ఆమెను తన కారులో తీసుకెళ్లి దింపినట్లు సమాచారం. మరో ఇద్దరు తారల పరిస్థితీ ఇదేనని, వీరిలో ఒక నటుడైతే పూర్తిగా మత్తు వూబిలో కూరుకొని పోయినట్లు తెలుస్తోంది. ఆబ్కారీ అధికారులు విచారించిన సినీ ప్రముఖుల్లో ఎక్కువ మంది ఈ ముగ్గురి పేర్లే చెప్పినట్లు తెలియవచ్చింది. దాని ఆధారంగానే పలు కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం.. మరిన్ని పటిష్ఠ ఆధారాలు సేకరించి, తర్వాత రంగంలోకి దిగాలనే ఆలోచనతో అధికారులు ఉన్నారు. ప్రస్తుతం సిట్ అధికారులు దీనిపైనే దృష్టి కేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

# హిందూ ధర్మాన్ని పాటించండి

## శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



ఋషీకేశ్: ఋషీకేశ్ విశాఖ శ్రీ శారదా పీఠం శాఖా భవనంలో చాతుర్మాస దీక్షలో ఉన్న షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి తన 22వ చాతుర్మాస దీక్షను జూలై 9న ప్రారంభించి సెప్టెంబర్ 6తో ముగించారు. చాతుర్మాస దీక్షా సమయంలో ఉత్తరాఖండ్ గవర్నర్ కృష్ణకాంత్‌పాల్, స్పీకర్ ప్రేమ్‌చంద్ అగర్వాల్, ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు, పలువురు స్వామి వారిని దర్శించి ఆశీస్సులు గైకొన్నారు. ఈ చాతుర్మాస కాలంలో స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి ఉదయాన్నే గంగాస్నానమాచరించి, ఆహ్నికం, భాష్యపాఠం, శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల ఆరాధనతోపాటుగా ప్రతీ రోజూ గంగా హారతి గావించేవారు. అంతేకాకుండా సాధుసంతులతో ధార్మిక విషయాలపై చర్చలు జరిపేవారు. సాధుసంతులకు బృందకారులకు, వేద విద్యార్థులకు బండారాలు (అన్నదానం) పలుమార్లు నిర్వహించి ఘనంగా సత్కరించేవారు. అనేకమంది యువతకు హిందూధర్మంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. బుధవారం ఉదయం పవిత్ర గంగానది స్నానమనంతరం భగవద్గీత పారాయణ గావించి చాతుర్మాస దీక్ష విరమణ గావించారు. తదుపరి రుషీకేష్ శాఖా భవనం నుండి హరిద్వార్ ప్రయాణించి సీమోల్లంఘన గావించారు. స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలోని విశాఖ శ్రీ శారదా పీఠానికి విచ్చేయుచున్నారు.



# ఏడాది గరిష్టానికి పసిడి



ముంబై: గ్లోబల్ రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం ధరలు మళ్లీ ఆకాశం వైపు చూస్తున్నాయి. ఇన్వెస్టర్ల కొనుగోళ్ళ కారణంగా డిమాండ్ బాగాపుంజుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా పసిడి ధరలు ఒక సంవత్సరం స్థాయికి చేరుకున్నాయి. దేశీయంగా కూడా ఇదే ధోరణి నెలకొంది. బంగారం ధరలు రూ. 30,500 (ఒక సంవత్సరం గరిష్టం) వైపు దూసుకుపోతున్నాయి.

ప్రపంచ బంగారం ధర గత ఏడాది సెప్టెంబరు 1,344.21 డాలర్లను తాకింది. నేడు గ్లోబల్ మార్కెట్లలో బంగారం ధరలు ఔన్స్ రోజుకు 1,339.87 డాలర్లవద్ద ఉంది. దేశీయ బంగారు ధరలు ప్రపంచ ధరలను అనుసరిస్తూ లాభాల్లో ట్రేడ్‌అవుతున్నాయి. ఎంసీఎక్స్ మార్కెట్ లో పది గ్రా పసిడి రూ. 15 ఎగిసి రూ. 30,238వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అక్టోబర్ బంగారు ఫ్యూచర్స్ రూ. 30,230గా ఉంది. వెండి కేజీ డిసెంబర్ డెలివరీ కేజీ రూ. 41,421కు చేరింది.

నార్త్ కొరియా సృష్టిస్తున్న యుద్ధమేఘాలు, దేశీయంగా దిగుమతి సుంకం, డాలర్-రూపాయి విలువ కూడా దేశీయ బంగారు ధరలు ప్రభావితం చేస్తాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. త్తర కొరియా సంక్షోభం కొనసాగితే బంగారు ధరలు మరింత పుంజుకుంటాయని కొంతమంది విశ్లేషకుల అంచనా. ఈ సంక్షోభ పరిస్థితి కొనసాగినట్లయితే, భారతీయ మార్కెట్లలో ఫ్యూచర్స్ ధర 10 గ్రా. రూ.30,500 మార్కును అధిగమిస్తుందని ఏంజిల్ బ్రోకింగ్ ఎనలిస్టు ప్రథమేష్ మాల్యా చెప్పారు. ఇదిలా ఉండగా డాలర్ మారకంలో రూపాయి విలువ మూడు వారాల కనిష్ఠానికి పడిపోయింది. రూ.0.7నష్టపోయి రూ.64.20 వద్ద ఉంది. అయితే దేశీయ స్టాక్‌మార్కెట్లు తీవ్రమైన ఊగిసలాట లమధ్య కొనసాగుతున్నాయి. ఒక దశలో 200 పాయింట్లను కోల్పోయిన సెన్సెక్స్ ప్రస్తుత 165 పాయింట్లు క్షీణించి 31, 645వద్ద నిఫ్టీ 44 పాయింట్లు నష్టపోయి 9908వద్ద ఉంది.

# శ్రీలంక వీధుల్లో కోహ్లీ గల్లీ క్రికెట్



కొలంబో: భారత క్రికెట్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. మూడు టెస్టులు, ఐదు వన్డేల సిరీసలను దక్కించుకున్న కోహ్లీ సేన ఏకైక టీ-20లోనూ విజయం సాధించి హ్యాట్రిక్ స్వీప్‌పై దృష్టి పెట్టింది. ఇరు జట్ల మధ్య బుధవారం ఏకైక టీ20 జరగనుంది. ఐదు వన్డేల సిరీస్‌లో చివరి వన్డే ఆదివారం జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం ఆటగాళ్లకు కాస్త తీరిక దొరకడంతో లంక వీధుల్లో చక్కెర్లు కొడుతున్నారు. ఈ క్రమంలో భారత క్రికెట్ జట్టు సారథి కోహ్లీ శ్రీలంక వీధుల్లో అభిమానులతో గల్లీ క్రికెట్ ఆడుతూ కనిపించాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ అయిన కోహ్లీ ఇక్కడ ఎడమ చేత్తో బ్యాటింగ్ చేసి స్థానికులను అబ్బురుపరిచాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు కోహ్లీ ఏ చేత్తో అయినా బ్యాటింగ్ చేయగలడు, అతనికి ఆ సామర్థ్యం ఉంది అంటూ ప్రశంసలు కురిపించేస్తున్నారు.

# ఇంటర్న్‌శాల సంస్థతో సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం



విశాఖపట్నం: విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుదలకు కావల్సిన శిక్షణ అందించేందుకు ఆనందపురం మండలంలోని గిడజాల సాయి గణపతి కళాశాల యాజమాన్యం ఇంటర్న్‌శాల సంస్థతో బుధవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డా.యం.మురళీకృష్ణ, ఇంటర్న్‌శాల మేనేజర్ (యూనివర్శిటీ రిలేషన్స్) వి.నవ్యరెడ్డి ఒప్పంద ధ్రువపత్రాల(ఎంఓయు)ను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు కంపెనీలోని ఇన్‌టర్న్‌షిప్‌తో పాటు లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ కలుగుతుందని తెలియజేశారు. ఇంటర్న్‌శాల మేనేజర్ నవ్యరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు నూతన ఆవిష్కరణలు రావాలని, కంపెనీలతో పాటు కళాశాలలు ఈ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఆధునిక సాంకేతిక ద్వారా శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్ అన్నారు. ఇన్‌టర్న్‌షాల ప్రతినిధులు, కళాశాల ప్రధానాచార్యుడు డా. యం.మురళీకృష్ణ, స్పాక్ అధికారి పి.జానీఖాన్, ప్లేస్‌మెంట్ అధికారి రమేష్‌నాయుడు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మంత్రి అఖిలప్రియ సంతకం ఫోర్జరీ



అమరావతి: రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి భూమా అఖిలప్రియకు షాకిచ్చాడు ఓ ప్రబుద్ధుడు. తప్పుడు సంతకంతో ఆమెను బురిడీ కొట్టించాలని ప్రయత్నించి చివరకు అడ్డంగా దొరికిపోయాడు. ఉద్యోగం కోసం ఏకంగా అఖిలప్రియ సంతకాన్నే ఓ లేఖ మీద ఫోర్జరీ చేసి, అంతటితో ఆగకుండా దానిని మంత్రి అఖిలకే అందజేశాడు. లేఖ చూసిన మంత్రి అవాక్కయ్యారు. అలీ అనే వ్యక్తికి వారం రోజుల్లో ఉద్యోగం ఇవ్వాలంటూ మంత్రి అఖిలప్రియ సిఫారసు చేసినట్లు ఆమె సంతకం ఫోర్జరీ చేసి ఉన్న లేఖ వచ్చినట్లు మంత్రి పేషీ సిబ్బంది ఎస్పీఎఫ్ కి ఫిర్యాదు చేశారు. పెదకూరపాడుకు చెందిన అలీ అనే వ్యక్తి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ పరిణామం మంత్రి పేషీలో కలకలం రేపింది. కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేపట్టారు.




# పారిశుధ్య నిర్వహణ ద్వారా పరిశుభ్రతపై శ్రద్ధవహించండి

**చెత్త లేకుండా చర్యలు తీసుకోండి**

**పిన్‌పాయింట్ ప్రకారం పారిశుధ్యం నిర్వహించండి**

**అన్ని రోడ్లు, డ్రెయిన్లను పరిశుభ్రమగా ఉంచాలి**

**మురుగు నిల్వకు అవకాశం లేకుండా చూడండి**

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: పారిశుధ్య నిర్వహణ ద్వారా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మూడవ జోన్‌లోని 25వ వార్డులో బుధవారం పర్యటించారు. తొలుత వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పరిశీలించారు. అనంతరం పాతపోస్టాఫీసు, షాదీ ఖానా, కోటవీధి, కదిరిదానప్ప వీధులను పరిశీలించారు. స్థానికులు చేసిన విజ్ఞప్తి మేరకు కదిరి దానప్ప వీధుల డ్రెయిన్లను పరిశీలించి లెవెల్స్ సక్రమంగా లేకపోవడం, పూడిక ఉండడం, మురుగు సక్రమంగా ప్రవహించకపోవడంతో వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఇ.ఇ ని ఆదేశించారు. అదేవిధంగా వీధులలో ఓపెన్ పోగులు ఉండడాన్ని గమనించి చెత్త లేకుండా చూడాలని, పిన్‌పాయింట్ ప్రకారం విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. అన్ని రోడ్లను, డ్రెయిన్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ఎప్పటికప్పుడు డ్రెయిన్ల పూడికను తీసివేయడం ద్వారా మరుగు ప్రవాహానికి ఆటంకం ఉండదని, దోమల వృద్ధి జరగదని అభిప్రాయపడ్డారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు సంక్రమించకుండా నివారించవచ్చునని పేర్కొన్నారు. పారిశుధ్య అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సత్వరం పారిశుధ్యాన్ని మెరుగు పరచడం ద్వారా ప్రజారోగ్యశాఖ పనితీరును ప్రదర్శించాలని పేర్కొన్నారు. మొత్తం మీద మూడవ జోన్ 25వ వార్డు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

తొలుత అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, పుట్‌పాత్‌లను సక్రమంగా పాదచారులు వినియోగించుకొనేలా చూడాలని ఆదేశించారు. బి.టి. రోడ్లతో బాటు ఫ్యాచ్ వర్కులు, జీబ్రా మార్కింగ్‌లకు పెయింటింగ్ నిర్వహించి నగరం మరింత పరిశుభ్రంగా, సుందరంగా ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, ఏ.ఇ సత్యనారాయణ, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com